తాగు.. ఊగు..





జిల్లా అంతటా భారీగా మద్యం విక్రయాలు

- గతంతో పోలిస్తే అమ్మకాలు ఎక్కువ.. లాభాలు తక్కువ
- కొన్ని బ్రాండ్‌లు ధర తగ్గించడమే కారణం
- కమీషన్ పెంచాలంటూ దుకాణదారుల డిమాండ్
- జిల్లా అంతటా బారులు ధమాల్
- సగానికి పడిపోయిన అమ్మకాలు

రోజు ఏదైనా.. ఆనందం.. విషాదం.. సందర్భం ఏమైనా కానీ.. సరదా అంటే ముందు గుర్తొచ్చేది మందు.. కార్తీకమాసం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో చాలామంది నిష్టగా ఉంటారు. మద్యం, మాంసానికి దూరంగా ఉంటారు. కానీ ఈ ఏడాది ఇప్పటివరకు పరిశీలిస్తే మద్యం విక్రయాలు భారీగానే ఉన్నాయి. మందు బాబులు తాగి ఊగారు. గతంకంటే మించి ఈసారి అమ్మకాలు నమోదవుతున్నాయి. లాభం విషయం పక్కనపెడితే అమ్మకాల్లో మాత్రం జోరుగానే ఉందని అంటున్నారు అధికారులు. తాగేయ్.. చిందేయ్ మందు బాబులు ఖుషీగా ఉన్నారు. మరో వైపు బారులన్నీ ధమాల్. రోజువారి అమ్మకాలు తగ్గి నష్టాలు పెరిగి ఇప్పుడు లబోదిబోమంటున్నారు.

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఏలూరు జిల్లా వ్యాప్తంగా గడిచిన నెలన్నర రోజుల్లోనే గతంకంటే మించి అమ్మకాలు భారీగా నమోదవుతున్నట్టు ఎక్సైజ్ అధికారుల అంచనా. కొత్త మద్యం విధానం అమలులోకి రావడం, దీనికి తగ్గట్టుగానే ఎక్కడికక్కడ మద్యం దుకాణాలకు కొత్తగా లైసెన్సులు జారీ చేయడం, అమ్మకాలు ప్రారంభించడం జరిగిపోయింది. ఫీజు పెంచినా ఎవరూ ఖాతరు చేయకుండా మద్యం దుకాణాల కోసం పోటీలు పడ్డారు. నిర్దిష్ట ప్రదేశంలో దుకాణాలు పెట్టే అవకాశం లేక లైసెన్సు పొందిన పదిహేను రోజుల్లో కూడా సాధించలేక పోయారు. ఇంకొందరు ఉన్న ప్రదేశం నుంచి ఏదొక ప్రాంతానికి దుకాణం మార్చేందుకు ప్రయత్నించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 144 మద్యం దుకాణాలు ఉన్నాయి. గతంతో పోలిస్తే ఈ దుకాణాల సంఖ్య పెరిగింది. గత నెల 15 తరువాత అత్యధికంగా మద్యం దుకాణాల్లో అమ్మకాలు ఆరంభించారు. మద్యం పాలసీ మారడం, కూటమి ప్రభుత్వం సరికొత్త విధానాలు అమలుపర్చడం, కొత్త బ్రాండ్‌లకు ఆస్కారం కల్పించడం వంటి పరిణామాలక్రమంలో దుకాణాలకు ఈనెల మొదటి నుంచే సరైన మద్యం బ్రాండ్‌లన్నీ అందుబాటులోకి వచ్చాయి. ఇంకేముంది ఎక్కడపడితే అక్కడ ఒక నిర్దిష్ట సమయంలోనే అమ్మకాలు కొనసాగించడం, ఇంకొందరేమో చాటుమాటుగా అమ్మకాలు సాగిస్తూనే వచ్చారు. తొలి నెల రోజుల వ్యవధిలోనే మద్యం విక్రయాలు ఆశించిన దానికంటే భారీగానే పుంజుకున్నాయి.

ఈ నెలలో లక్ష కేసుల విక్రయం

ఈనెల 1 నుంచి 25 వరకు ఐఎంఎల్ రకం మద్యం లక్షా 4 వేల కేసుల విక్రయాలు సాగాయి. బీర్ల విషయంలో 30 వేల కేసులను అధిగమించాయి. గతంలో ఈ అమ్మకాల సంఖ్య కాస్తంత తక్కువగా ఉంది. అప్పట్లో ధరలు రెట్టించి అమ్మడం, ప్రస్తుతం కొన్ని రకాల బ్రాండ్‌లపై ధరలు తగ్గించడంతో ప్రభుత్వానికి ఆదాయం మాత్రం స్వల్పంగానే పెరిగినట్టయింది. దీనికితోడు నూరు శాతం దాటి 150 శాతం వరకు అమ్మకాలు పెరిగినట్టు విశ్లేషిస్తున్నారు. గతంతో పోలిస్తే ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకే మద్యం దుకాణాలు తెరిచి ఉండేవి. ఆలోపే మద్యం విక్రయాన్ని పూర్తి చేసేవారు. ఆ తదుపరి సమయమంతా జనం బారులవైపే దూసుకుపోయేవారు. ఇప్పుడు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు విక్రయాలు సాగిస్తుండడంతో అమ్మకాలు పుంజుకున్నాయి.

లాభాలు లేవు..!

ప్రసుత మద్యం విధానం మందు బాబులకు సంతృప్తి కలిగిస్తున్నా అమ్మకాల్లో మాత్రం ఆశించిన లాభాలు లేవని మద్యం దుకాణాల నిర్వాహకులు లబోదిబోమంటున్నారు. మద్యం విక్రయాలపై కమీషన్‌ను పెంచాలని కోరుతున్నా ప్రభుత్వం దానికి సిద్ధంగాలేదని, ఈ కారణంగా తాము తొలి నెలలోనే నిర్వహణ చార్జీల భారాన్ని అదనంగా మోయాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. ఏలూరు నగర పరిధిలో ఒక్కొ దుకాణంలో సరాసరిన సాగాల్సిన అమ్మకాల్లో ఎగుడు దిగుడు కచ్చితంగా ఉంటుందని చెబుతున్నారు. ప్రత్యేకించి కార్తీకమాసం కావడంతో ప్రతీ ఏటా అమ్మకాల శాతం తగ్గుతూనే ఉంటుందని, ఈసారి మాత్రం అమ్మకాలు తగ్గలేదని, లాభాల విషయానికి వచ్చేసరికి ఆశించినట్టుగా లేనేలేదని మద్యం విక్రయదారులంతా ఆందోళనలో ఉన్నారు. ఈనెల 25 రోజుల్లోనే సుమారు రూ.38 కోట్ల అమ్మకాలు సాగించారు. ఏలూరు నగరంలో లైసెన్సు పొందిన దుకాణాలు 21 ఉండగా, వీటిలో అమ్మకాల శాతం కూడా జిల్లాలో మిగతా వాటికంటే నగరంలోనే అత్యధికంగా ఉన్నాయి. భీమడోలు, చింతలపూడి, ఏలూరు, జంగారెడ్డిగూడెం, కైకలూరు, నూజివీడు, పోలవరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నెలవారీ విక్రయల టార్గెట్‌లలో అందరూ ముందు వరుసలోనే ఉన్నట్టు కనిపిస్తుంది.

బార్లు.. ధమాల్



గడిచిన వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ మద్యం దుకాణాలకంటే బార్లలోనే అమ్మకాలు గరిష్ట స్థాయికి చేరేవి. అప్పట్లో బార్‌కు ఏటా కోటి రూపాయలకుపైగా లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉన్నందున దీనిని సాకుగా తీసుకుని ఎంఆర్‌పీ మించి మరీ అమ్మకాలు సాగించేవారు. క్వార్టర్ ఒక్కింటికి రూ. 40 చొప్పున అదనంగా ధర పెంచి మరీ అమ్మకాలు సాగించేవారు. రాత్రి 9 గంటలకే మద్యం దుకాణాలు మూసివేయడంతో రాత్రి 11 గంటల వరకు ఉండే బారులవైపే అందరూ పరుగులు తీసేవారు. రోజువారి అమ్మకాలు కూడా గరిష్ట స్థాయిలో జరిగేవి. ఇప్పుడు కొత్త మద్యం విధానంతో ఎక్కడికక్కడ ప్రైవేటు లైసెన్సు దుకాణాలు తెరవడం, వీటిలో ప్రత్యేకించి కొన్ని బ్రాండ్‌లను అందుబాటులో ఉంచడంతో ఒక్కసారిగా బారువైపు వెళ్ళడానికి జనం మొహం చాటేశారు. దీంతో కొత్త మద్యం విధానం గత నెలలో ప్రారంభమైన నాటి దగ్గర నుంచి బారులలో అమ్మకాలు పూర్తిగా క్షీణించాయి. దీనితో బార్ల యాజమాన్యాలు అప్రమత్తమయ్యాయి. గతంలో అమ్మకాలపై ఎంఆర్‌పి కంటే రూ.40 అదనంగా ధర వసూలు చేయగా ప్రస్తుతం పది రూపాయలకు కుదించుకున్నారు. క్వార్టర్ ఒక్కింటికి సరాసరి రూ.30 తగ్గించారు. గతంలో ఒక బారులో రోజుకు 15 నుంచి 20 కేసులు మద్యం విక్రయించగా ఇప్పుడు అది సరాసరి పది కేసులకు పడిపోయింది. రోజువారి ఒక్క బారుకు రూ.35 వేల నుంచి రూ.40 వేల నష్టం వస్తున్నట్లు ఆయా యాజమాన్యాలు లబోదిబోమంటున్నాయి. బార్ లైసెన్సు గడువు వచ్చే ఏడాది ఆగస్టుతో ముగియనుంది. ఈలోపు రోజుకి జరిగే నష్టం లెక్కేసుకుంటే లైసెన్సు ఫీజుకంటే ఎక్కువే అవుతుందని లబోదిబోమంటున్నారు. మద్యం ప్రియులు మాత్రం నెలల తరబడి బారులు తమ జేబులకు చిల్లులు పెట్టాయని, ఇప్పుడా పరిస్థితి లేదని, ధరలు తగ్గడమే కాకుండా ఇష్టపడే బ్రాండ్‌లు అందుబాటులోకి వచ్చాయని సంతృప్తి పడుతున్నారు. ఇంకోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ధరలు అన్ని బ్రాండ్‌లపై ధర తగ్గుముఖం పడుతుందని ఆశించామని, దీనికి తగ్గట్టుగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోలేకపోయిందని అసంతృప్తి మందుబాబుల్లో ఉంది.



బడి భోజనం మరింత బలం

- భోజనం ఖర్చు పెంచిన ప్రభుత్వం
- డిసెంబరు నుంచి కొత్త ధరలు అమలు

ఏలూరు అర్బన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): వైసీపీ పాలనలో గత రెండేళ్ల మధ్యాహ్న భోజన పథకాన్ని గాలి కొదిలేశారు. నాణ్యత, రుచికోల్పోయిన ఆహార పదార్థాలను కూటమి ప్రభుత్వం మెరుగుపరచనుంది. భోజన పథకంలో ఒక్కో విద్యార్థికి ఆహార పదార్థాల ఖర్చును పెంచనున్నారు. వంట ఖర్చులను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామ్యం అందించనుంది. మధ్యాహ్న భోజనం వంట ఖర్చులను (కుకింగ్ కాస్ట్) పెంచడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించవచ్చని భావిస్తున్నారు. ధరల పెంపుతో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఒక్కొక్కరికి ఇప్పటివరకు రూ.5.45 చెల్లిస్తున్నారు. డిసెంబరు నుంచి రూ.6.19, ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ఒక్కొక్కరికి రూ.8.17 నుంచి రూ.9.29 పెంచి సంబంధిత ఏజెన్సీలకు చెల్లిస్తారు.

అదనపు వ్యయం రాష్ట్ర ప్రభుత్వానిదే..

జిల్లాలో 1803 ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 1,19,921 మంది బాలబాలికలు పదో తరగతి వరకు చదువుతున్నారు. వీరిలో ఈ ఏడాది అక్టోబరునాటి రోజువారీ సగటు హాజరు 1,01,780 మందికాగా, మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకుంటున్న విద్యార్థులు 98,296మంది ఉన్నారు. మధ్యాహ్న భోజన పథకం ఖర్చులో 60శాతం కేంద్ర ప్రభుత్వం, 40శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంది. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకే భోజన పథకానికి తనవాటా 60 శాతం నిదులు సమకూరుస్తుంది. 9, 10 తరగతుల విద్యార్థుల భోజనం ఖర్చులను మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి వస్తోంది. భోజన పథకం మెనూలో వారానికి ఐదు రోజుల కోడిగుడ్లు, మూడు రోజులు వేరుశెనగపప్పు, బెల్లం పాకంతోచేసిన అచ్చు (చిక్కీ)లను అందిస్తున్నారు. ఆహార పదార్థాల ముడి సరుకుల ధరలు పెరగడంతో ప్రాథమిక తరగతుల విద్యార్థులు ఒక్కొక్కరికి 43 పైసలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఒక్కొక్కరికి 40 పైసల వంతున అదనంగా రాష్ట్ర ప్రభుత్వమే ఖర్చు చేస్తోంది. జిల్లాలో 9,10 తరగతుల విద్యార్థులు 28,346 మంది భోజనం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా నెలకు రూ. 31,96,365 ఖర్చు చేస్తోంది. బియ్యం, వంట ఖర్చులనిచ్చి ఆహార పదార్థాలను వండి పెట్టేందుకు జిల్లాలో మొత్తం 3320 మంది కుక్ కం హెల్పర్లు ఉన్నారు. వీరికి నెలకు ఒక్కొక్కరికి రూ.3వేలు గౌరవ వేతనం చెల్లిస్తున్నారు.

రేపే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

ఏలూరు సిటీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు ఈ నెల 30న పంపిణీ చేయనున్నారు. డిసెంబరు 1 ఆదివారం సెలవు కారణంగా ఒకరోజు ముందుగానే పింఛన్ మొత్తాలను అందజేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 30న ఏదైనా కారణంతో పింఛన్‌లు తీసుకోని వారికి ఈనెల 2న సోమవారం పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏలూరు జిల్లాలో డిసెంబరు నెలలో 2,62,836 మంది పింఛన్ లబ్దిదారులకు రూ. 112.68 కోట్లు పంపిణీ చేయాల్సి ఉంది. జిల్లాలో 5298 మంది సిబ్బంది ఉదయం 6గంటలకే పంపిణీ ప్రారంభించాలని, మొదటి నాలుగు గంటల్లో పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని చెప్పారు.

ఈవీఎం గొడౌన్ తనిఖీ

కలెక్టరేట్‌లో ఈవీఎం యంత్రాలు, వీవీ ప్యాట్‌లు భద్రపరిచే గోడౌన్‌ను కలెక్టర్ కె వెట్రిసెల్వి గురువారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గొడౌన్ తాళాలు, సీసీ కెమేరాల పనితీరు, అగ్నిమాపక పరికరాలు ఆమె పరిశీలించారు. అనంతరం సెక్యూరిటీ లాగ్ బుక్‌ను పరిశీలించి సంతకం చేశారు. ఈవీఎం గొడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



సెలవుల కోత శిక్షణ మోత

టీచర్స్ జేఏసీ నిరసన.. చర్చలు..

ఏలూరు అర్బన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు సెలవుల్లో కోత, శిక్షణల మోతపై సబంధిత సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం ఉపాధ్యాయులకు మంజూరుచేసిన క్యాజువల్ లీవు(సీఎల్)ను జిల్లాలో వినియోగించుకోవడానికి విద్యాశాఖ అధికారులు పెడుతున్న ఆంక్షలను సడలించాలని డిమాండ్ చేస్తూ డీఆర్వో వి.విశ్వేశ్వరరావును, టీచర్లకు సమగ్రశిక్ష ఆద్వర్యంలో ఇస్తోన్న లీడర్‌షిప్ ట్రైనింగ్‌లను నాన్-రెసిడెన్షియల్ విధానంలో జిల్లా కేంద్రంలోనే నిర్వహించాలని అభ్యర్థిస్తూ డీఈవో వెంకటలక్ష్మమ్మను గురువారం సాయంత్రం అన్ని ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) జిల్లా నాయకులు వేర్వేరుగా కలసుకుని చర్చలు జరిపారు. డీఈవో కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం కలెక్టరేట్‌కు ప్రదర్శనగా వెళ్ళిన జేఏసీ నాయకులు అక్కడ కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డీఆర్వోతో చర్చలు జరిపి, వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జేఏసీ సభ్య సంఘాల నాయకులు రవికుమార్, ఆంజనేయులు, సాల్మన్‌రాజు, కృష్ణ, రెడ్డిదొర తదితరులు మీడియాకు చర్చల వివరాలను తెలియజేశారు.

రాష్ట్రంలో ఏ జిల్లాలో లేనివిధంగా ఏలూరుజిల్లాలో టీచర్లకు వ్యక్తిగత సెలవుల మంజూరులో ఎంఈవోలు, డీవైఈవోలు తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని వివరించారు. టీచర్లకు జీవో 70 ఉత్తర్వులప్రకారం సాధారణ, ప్రత్యేక సాధారణ సెలవులను మంజూరుచేసే అధికారం స్కూలు హెచ్‌ఎంలకే ఉందని, దీనికి భిన్నంగా జిల్లాలో ఆ అధికారాలను ఎంఈవోల చేతుల్లోకి తీసుకుని ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా మండలాన్ని యూనిట్‌గా తీసుకుని రోజుకు 10శాతం మందికి మించి సెలవులు మంజూరు చేయకపోవడంతో అనారోగ్య సమస్యలు, అకస్మాత్తుగా వచ్చిపడే ఇబ్బందులతో ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారని డీఆర్వోకు తెలియజేసినట్టు జేఏసీ నాయకులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠశాల నిర్వహణకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కల్పించిన సెలవులను మాత్రమే ఉపాధ్యాయులు ఉపయోగించుకుంటారని, ఆ మేరకు గతంలోవున్న విధానాలనే సెలవుల మంజూరులో అమలుచేసేలా చూడాలని డీఆర్వోను అభ్యర్థించారు.

నాన్ రెసిడెన్షియల్ శిక్షణకు పరిమితంచేయాలి

ఇటీవల అగిరిపల్లిలోని హిల్ ప్యారడైజ్ స్కూలులో రెసిడెన్షియల్ శిక్షణకు హాజరైన ఉండి మండలం హైస్కూలు హెచ్‌ఎం గుండెపోటుతో ట్రైనింగ్ క్యాంపులోనే మృతిచెందిన సందర్భంలో ఇకపై నాన్-రెసిడెన్షియల్ శిక్షణ తరగతులను నిర్వహిస్తామని హామీ ఇచ్చిన విద్యాశాఖ ఉన్నతాధికారులు అమలు చేయడం లేదు. తాజాగా గురువారం విజయనగరం జిల్లాలో రెసిడెన్షియల్ శిక్షణకు హాజరైన ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి చెందారని టీచర్స్ జేఏసీ నాయకులు ఆరోపించారు. డీఈవో వెంకటలక్ష్మమ్మతో జరిపిన చర్చల్లో నాన్-రెసిడెన్షియల్ శిక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. అధికారులను కలిసినవారిలో యూటీఎఫ్, పీఆర్టీయూ, ఏపీఎస్టీఏ, డీటీఎఫ్, బీటీఏ, అపస్, ఏపీటీఎఫ్, ఎస్టీయూ, ఆర్‌యూటీఏ, ఎస్టీయే, ఏపీటీఎఫ్-1938 తదితర టీచర్స్ జేఏసీ సభ్య సంఘాల నాయకులున్నారు.



అంగన్‌వాడీలకు అదనపు భారం

- సామాజిక కార్యక్రమాలకు సొమ్మేది
- 20 నెలలుగా విడుదల కాని బడ్జెట్
- సొంత ఖర్చులతోనే నిర్వహణ

ముదినేపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే సామాజిక కార్యక్రమాలకు అదనపు భారం పడుతోంది. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే అన్నప్రాసన, అక్షరాభ్యాసం, సాముహిక సీమంతం తదితర కార్యక్రమాలకు రెండేళ్లుగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేయడం లేదు. కేంద్ర ప్రభుత్వ స్త్రీ శిశు సంక్షేమ శాఖ 2023 మార్చి నుంచి బడ్జెట్ విడుదల చేయకపోవటంతో అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు సొంత సొమ్మును ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పథకంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతీ నెల 8, 22 తేదీల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది. 0-6 మధ్య వయస్సు కలిగిన పిల్లల పోషకాహార, ఆరోగ్య పరిస్థితిని మెరుగుపర్చడం, మానసిక, శారీరక, సామాజికాభివృద్ధిని పెంపొందించడం వంటి కార్యక్రమాలతోపాటు పిల్లలకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఒక్కొక్క కార్యక్రమానికి రూ.250 చొప్పున నెలకు రెండుసార్లు ఒక్కో అంగన్‌వాడీ కేంద్రానికి రూ.500 కేంద్ర ప్రభుత్వ స్త్రీ శిశు సంక్షేమశాఖ చెల్లిస్తుంది. రెండేళ్లుగా కేంద్రం నుంచి బడ్జెట్ విడుదల చేయడం లేదు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లే సొమ్ము ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రానికి రూ.10వేలు రావాల్సి ఉంది. చేపట్టిన సామాజిక కార్యక్రమాలు ప్రత్యేక యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నా ఖర్చులు మాత్రం ప్రభుత్వం చెల్లించడం లేదు. చిరుద్యోగులైన అంగన్‌వాడీ టీచర్లకు ఈ ఖర్చు భారంగానే మారింది. ఒక్కోసారి ఈ ఖర్చు నెలకు రూ.500 నుంచి రూ.800 అవుతున్నదని పలువురు చెబుతున్నారు.

రూ. 2.22 కోట్లు పెండింగ్

సామాజిక ఆధారిత కార్యక్రమాల నిర్వహణకు ఏలూరు జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.2.22 కోట్లు బడ్జెట్ విడుదల కావాల్సి ఉంది. జిల్లాలో 1959 అంగన్‌వాడీ కేంద్రాలు, 266 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. కైకలూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 311 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా, సుమారు రూ.28 లక్షలు రావాల్సి ఉంది.

బడ్జెట్ విడుదల కాలేదు

అంగన్‌వాడీల్లో నిర్వహించే సామాజిక ఆధారిత కార్యక్రమాలకు సంబంధించిన బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సి ఉంది. సొమ్ము విడుదలైన తర్వాత అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు బకాయిలు చెల్లిస్తాం.

- పద్మావతి, ఐసీడీఎస్ పీడీ, ఏలూరు జిల్లా

అర్ధరాత్రి చక్కర్లు కొట్టిన కారు

- ఏలూరులో గస్తీ పోలీసుల తనిఖీ
- కారులో ముగ్గురు యువకులు, ఒక గన్
- పోలీసుల అదుపులో యువకులు
- రాజకీయ ఒత్తిడితో ఒకరిని వదిలేశారు?
- కేసు నమోదు కాలేదు..!

ఏలూరు క్రైం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : అర్ధరాత్రి వేళ ఏలూరు నగరంలో కారులో ముగ్గురు యువకులు అనుమానాస్పదంగా తిరుగుతున్నారు. రాత్రి గస్తీ నిర్వహించే మహిళా ఎస్‌ఐకు అనుమానం వచ్చింది. సిబ్బందితో కారును చుట్టుముట్టారు. ఆ కారులో ముగ్గురు యువకులు ఉండడం, వారి వద్ద ఒక గన్ కూడా ఉండడంతో అవాక్కయ్యారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు. ఆ ముగ్గురు ఎవరు, అర్ధరాతి వేళ కారులో అక్కడ ఉండాల్సిన పరిస్థితి ఏమిటనే కోణంలో దర్యాప్తు చేపడుతున్న తరుణంలోనే రాజకీయ ఒత్తిడి వస్తున్నట్లు సమాచారం.

అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం మేరకు ఏలూరు కొత్తపేట ప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో ఒక కారు అనుమానాస్పదంగా ఆగి ఉండడంతో మహిళా ఎస్‌ఐ తన సిబ్బందితో చుట్టుముట్టారు. ముగ్గురు యువకులు ఉండడం చూసి కారును తనిఖీ చేశారు. యువకుల వద్ద ఒక గన్ ఉండడంతో వెంటనే వారిని స్టేషన్‌కు తరలించారు. అది ఏ గన్ అన్నది పోలీసులు విచారణ జరపాల్సి ఉంది. ఏ గన్ అయినప్పటికీ అర్ధరాత్రి వేళ ముగ్గురు యువకులు గన్‌తో తిరగడం చట్టరీత్యా నేరం. అది ఏ గన్ అనేది నిర్ధారించడానికి పోలీసులు ఎలాంటి ప్రయత్నం చేయలేదని తెలుస్తోంది. ఇదిలా ఉండగా రాజకీయ ఒత్తిళ్లతో ఆ ముగ్గురిలో ఒక యువకుడిని పంపించి వేసినట్లు సమాచారం. ఆ ముగ్గురు ఏలూరు రూరల్ ప్రాంతానికి చెందినవారై ఉండి అర్ధరాత్రి వేళ 1.30 గంటల సమయంలో కొత్తపేట ప్రాంతంలో మాటువేసి ఉండడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎవరినైనా కిడ్నాప్ చేయడానికి వచ్చారా, బెదిరించడానికి వచ్చా మరేఇతర కారణాలు ఉన్నాయా అనే విషయాలను పోలీసులు బహిర్గతం చేయాల్సి ఉంది. ఆ గన్ కథ ఏమిటో ఉన్నతాధికారులే తేల్చాల్సి ఉంది. ఈ సంఘటనతో నగరంలో ఒక్కసారిగా నగర ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఏలూరు టూటౌన్ ప్రాంత పరిధిలో హోటల్‌లో ఒకరిని బెదిరించి, కిడ్నాప్ చేసి ఊరి చివరకు తీసుకువెళ్ళి గాలిలో కాల్పులు జరిపిన సంఘటనలు ఉన్నాయి. ఆ కేసులో నకిలీ ఐపీఎస్ అధికారిని, అతని ముఠాను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ ముగ్గురు ఎవరు, ఎందుకు ఆగన్ కలిగి ఉన్నారనేది ఉన్నతాధికారులే తేల్చి ప్రజలల్లో ఉన్న భయభ్రాంతులను తొలగించాల్సి ఉంది.



నూజివీడు ఏరియా ఆసుపత్రి

ఆసుపత్రులకు అవార్డులు

తాడేపల్లిగూడెం, నూజివీడు ఆస్పత్రులకు రాష్ట్రంలో ప్రథమ, ద్వితీయ స్థానాలు

ఏలూరు క్రైం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు పరిశుభ్రత మంచి సౌకర్యాల కల్పనలలో సత్ఫలితాలు సాధించిన ఆస్పత్రులకు ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఉమ్మడి జిల్లాల్లోని తాడేపల్లిగూడెం, నూజివీడు ఏరియా ఆసుపత్రులు రాష్ట్రస్థాయిలోనే ప్రథమ, ద్వితీయ ఉత్తమ స్థానాలు దక్కించుకున్నాయి. ప్రత్యేక వైద్య బృందాలు రాష్ట్రవ్యాప్తంగా ఆస్పత్రులను తనిఖీ చేసి మార్కులను కేటాయించారు. ఆ మార్కులను బట్టి ప్రథమ, ద్వితీయ కేటగిరిల్లో అవార్డులు, నగదు బహుమతులను అందిస్తారు. ఈ క్రమంలో గురువారం అవార్డుల జాబితా విడుదల చేసింది. తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి బెస్ట్ ఏరియా ఆసుపత్రిగా 10 లక్షల నగదు బహుమతి గెలుచుకుంది. నూజివీడు ఏరియా ఆసుపత్రి బెస్ట్ రన్నరప్‌గా ఎంపికైంది. 96.43 మార్కులు సాధించి 7.5 లక్షల సొంతం చేసుకుంది. పశ్చిమ గోదావరి జిల్లాలోని అత్తిలి పీహెచ్‌సీ 99.80 మార్కులతో ప్రథమ స్థానంలో ఉంది. పశ్చిమగోదావరి జిల్లాలో గొల్లవానితిప్ప, ప్రాతళ్ళమెరక హెచ్‌డబ్ల్యుసీలు మంచి మార్కులతో ఉత్తమ స్థానాల్లో నిలిచి నగదు ప్రోత్సాహకాలు దక్కించుకున్నాయి.

దొంగల ముఠా కలకలం

7

భీమవరంలో 9 మంది అరెస్టు.. ముగ్గురు పరారీ రెండు కార్లు, రెండు బైక్‌లు, మారణాయుధాలు స్వాధీనం



బాలింతను విచారిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

పుట్టకుండానే అమ్మకానికి బిడ్డ

వైద్య ఖర్చులకు నగదు చెల్లింపు

డెలివరీ కావడంతో తీసుకెళ్లడానికి విజయవాడ నుంచి వచ్చిన మహిళ

అడ్డుకున్న పోలీసులు..

ఐసీడీఎస్ అధికారుల విచారణ

7

నేటి నుంచే బి ఫార్మసీ కౌన్సెలింగ్

అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి


నివాళులర్పిస్తున్న మంత్రి నిమ్మల,


చంద్రబాబుతో డిప్యూటీ స్పీకర్ రఘురామ,ఆయన తనయుడు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే రామమూర్తినాయుడు పెదకర్మ చిత్తూరు జిల్లా నారావారిపల్లిలో గురువారం జరిగింది. ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, నారావారిపల్లి వెళ్లి నివాళులర్పించారు.. చంద్రబాబును, రామ్మూర్తినాయుడు కుమారులను పరామర్శించారు..


కొత్తపల్లి సుబ్బారాయుడు

చిన వెంకన్న హుండీ ఆదాయం రూ.1.84 కోట్లు

ద్వారకాతిరుమల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమల శ్రీవారికి ఆలయ హుండీల ద్వారా మంచి ఆదాయం సమకూరింది. 17 రోజుల కాలానికి గాను జరిగిన ఈ లెక్కింపులో రూ1.84 కోట్లరూపాయల ఆదాయం లభించినట్లు ఈవో ఎన్వీ సత్యన్నారాయణమూర్తి తెలిపారు. ప్రమోద కల్యాణమండప ఆవరణలో గురువారం భద్రతాఏర్పాట్ల నడుమ హుండీల లెక్కింపు నిర్వహించారు. 1,84,31,118 రూపాయల నగదుతో పాటు భక్తులు సమర్పించిన కానుకల రూపేణా 381 గ్రాముల బంగారం, 4.485 కేజీల వెండి లభించిందన్నారు. రద్దయిన పాతనోట్లు రూ.500 (2),1000(1) 2000(4)తో పాటుగా విదేశీ కరెన్సీ లభించింది.


లెక్కింపు నిర్వహిస్తున్న సిబ్బంది


ఆచార్య సుధాకర్‌ను సన్మానిస్తున్న పెనుగొండ కళాశాల అధ్యాపక బృందం

కమ్మనైనది.. తెలుగు భాష

నన్నయ్య యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్

పెనుగొండ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): భాషల్లో తెలుగు భాష కమ్మనైనదని నన్నయ్య యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్ అన్నారు. పెనుగొండ ఎస్వీకేపీ కళాశాలలో అంతర్జాతీయ తెలుగు సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వాసిలి వసంత కుమార్ రాసిన పుస్తకాలు సమాజాన్ని, తెలుగు లోకాన్ని ఎంతో ప్రభావితం చేస్తాయని ఆయన రచన శైలి అద్భుతమని సాహిత్యాన్ని పరిశోధన దిశగా తీసుకోవాలని ఆయన కోరారు. ఇలాంటి గొప్ప రచయితలు తమ కళాశాలకు రావడం అదృష్టమన్నారు. కళాశాల సెక్రటరీ ,కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు మాట్లాడుతూ తెలుగు భాష పట్ల పుస్తక పఠన పట్ల ఆసక్తి ఏర్పరచుకోవాలన్నారు. ప్రస్తుత కాలంలో పఠనాసక్తి తగ్గిపోతుందన్నారు. ఆసక్తిని పెంపొందించే దిశగా భాషాభివృద్ధి జరగాలన్నారు. అణుశక్తి శాస్త్రవేత్త జీవీజీకె మూర్తి మాట్లాడుతూ తెలుగుభాషను అభివృద్ధి చేయాలంటే అందరం కలిసికట్టుగా సైనికుల్లా పని చేయాలన్నారు. తెలుగు భాషకు తమ సేవలు అందించిన డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహనరావు, కేవీ ఎండీ వరప్రసాద్‌లను అభినందించారు. అనంతరం వనపర్తి సత్యనారాయణ వాసులు సాహిత్యాన్ని గేయాల రూపంలో ఆల పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంకురాత్రి సూర్యనారాయణ, తెలుగు విభాగ అధ్యాపకులు ఆదషా, సురేష్, సుబ్బారావు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా సెంటర్లు నిర్వహిస్తే చర్యలు తప్పవు : డీఎంహెచ్‌వో

భీమవరం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి):ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లు, ఫిజియోథెరపీ సెంటర్‌లు, డియాగ్నోస్టిక్ సెంటర్ లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు హెచ్చరిం చారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నట్లుగా గుర్తిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబం.దనల మేరకు అన్నీ అనుమతులు తీసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు పొందాలని, రెన్యు వల్ రిజిస్ట్రేషన్ గడువులోగా నమోదు చేసుకో వాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రత రోగులకు చికిత్సలకు అవసరమైన సదు పాయాలు, తాగు నీరు ఆసుపత్రి రికార్డులు, రిజిస్టర్ నిర్వహణ వివిధ పరీక్షల ఫీజు ధరల పట్టికను అందరికీ కనబడే విధంగా ప్రద ర్శించాలని, అగ్నిమాపక రక్షణ పరికరాల నిర్వహణ నైపుణ్యంపై సిబ్బంది అంద రికీ అవగాహన కల్పించాలని చెప్పారు. నోటిఫైడ్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, కుక్క కాటు, పాము కాటు, వివరాలు నిర్దేశిం చిన హెచ్ఐఎంఎస్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాల న్నారు. పౌర రిజిస్ట్రేషన్ వ్యవస్థ సవరణ చట్టం ప్రకారం అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు జననాలు, నిర్జీవ జననాలు, మరణాలను సకా లంలో నమోదు చేయాలని చెప్పారు. చట్టాన్ని ఉల్లం ఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఆర్జీయూకేటీ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

నూజివీడు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) :ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి ఆర్జీయూకేటీ రోబోటిక్స్ ఫర్ అటానమస్ నావిగేషన్ సిస్టమ్స్‌పై స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తు న్నట్లు ఆర్జీయూకేటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ్ కుమార్, యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఎస్.అమరేంద్ర కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి గోడ పత్రికను వారు గురువారం ఆవిష్కరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ డిసెంబర్ 10వ తేదీ నుంచి 14 వరకు ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించటం జరు గుతుందని, ఇందులో 50మంది అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, అనంతరం 400 మంది విద్యార్థుల కోసం నాలుగు క్యాంపస్‌లలో శిక్షణ అందించేందుకు ఈ అధ్యాపకులు కృషి చేస్తారన్నారు. ఈ స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ లో పాల్గొనే విద్యార్థులు 9949860571 నంబర్‌లో సంప్రదించవచ్చని వారు తెలిపారు.



బీరువా భద్రం..

కుముదవల్లి గ్రామంలోని 128 సంవత్సరాలు కలిగిన గ్రంథాలయానికి ఎంత పేరుందో ఆ గ్రంథాలయంలో ఉన్న అతిపురాతన చెక్క బీరువాకి కూడా అంతే విలువుంది. ఓల్డీజ్ గోల్డ్ అన్న చందంగా ఆ గ్రంథాలయంలో 87 సంవత్సరాలు కలిగిన చెక్క బీరువా కూడా నేటికి అంతే సుందరంగా ఉంది. గ్రామానికి చెందిన కోడి రామమూర్తి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 1937 సంవత్సరంలో గ్రంథాలయానికి ఈ చెక్క బీరువాను బహూకరించారు. అప్పట్లో చెక్క బీరువాలను ఎంతో అపురూపంగా చూసుకునేవారు. అ చెక్క బీరువాల్లోనే విలువైన సామాగ్రి పెట్టుకునే వారు. కుముదవల్లి గ్రంథాలయంలో ఈ చెక్క బీరువాను కూడా అంతే అపురూపంగా చూసుకుంటూ పుస్తకాలను ఈ బీరువాలోనే భద్రపరుస్తుండే వారు. అనాటి నుంచి నేటి వరకు గ్రంథాలయ పాలకులు ఈ బీరువాను జాగ్రత్తగా చూసుకుంటూ ఆ నాటి జ్ఞాపకాన్ని పదిల పరుస్తూ ఆ గ్రంథాల యానికి వచ్చే ప్రతీ ఒక్కరికి బీరువా ప్రాముఖ్యత చాటి చెపుతున్నారు.

-పాలకోడేరు



డిసెంబరులో గట్టి మేళం





మూఢం కారణంగా రెండు నెలలుగా మూగబోయిన పెళ్లి పందిళ్లలో డిసెంబర్ నుంచి గట్టి మేళం మోగనుంది.ఈ డిసెంబర్‌లో భారీగా పెళ్లిళ్లు ఫిక్స్ అయ్యాయి. దీంతో ఇటు పెళ్లి మండపాల నుంచి ఆలయ మండపాల వరకూ బుక్ అయ్యాయి. సన్నాయి మేళం నుంచి కేటరింగ్ వరకూ ఖాళీలేదనే మాటలు వినిపిస్తున్నాయి. కొందరు ముందు జాగ్రత్తగా కల్యాణ మండపాలు, సన్నాయి మేళాలు, ముఖ్యంగా పెళ్లి చేసే పురోహితులను బుక్ చేసుకున్నారు. జిల్లాలో ఉన్న వందలాది కల్యాణ మండపాలు, ప్రసిద్ధ దేవాల యాలు, ఆలయ మండపాలతో పాటు ఇళ్ల వద్దే మండపాలు వేసుకుని వివాహాలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

మార్గశిరంలో మెండుగా పెళ్లిళ్లు

ఒక్కటి కానున్న కొత్త జంటలు

పెళ్లిళ్లకు ముహూర్తం ఫిక్స్

కల్యాణ మండపాలన్నీ ఫుల్

పురోహితులు, భజంత్రీలు, కేటరింగ్ సర్వీసుకు డిమాండ్

ద్వారకాతిరుమల/ తాడేపల్లిగూడెం రూరల్ నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఈ మార్గశిర మాసంలో మూడుముళ్ల బంధంతో పలు జంటలు ఒక్కటి కానున్నాయి. కార్తీకంలో అంతంత మాత్రంగా పెళ్లిళ్లు జరగ్గా మార్గశిరంలో అధికంగా జరుగనున్నాయి. డిసెంబరు 4 నుంచి పెళ్లిళ్లు భారీగా జరగనున్నాయి. వచ్చే నెల 4 నుంచి 25 వరకూ వివాహాలకు మంచి ముహూర్తాలే ఉన్నాయని పురోహితులు చెబుతున్నారు. డిసెంబరు 4, 7, 14, 15 తేదీల్లో ముహూర్తాలు మంచివని పండితులు వివరిస్తున్నారు.

అందరికీ తగిన ముహూర్తాలు

ఈ మార్గశిరంలో అన్ని నక్షత్రాల వారికి తగిన బలమైన ముహూర్తాలున్నాయి. వచ్చేనెలలో 4, 7, 14, 15 న మంచి ముహూర్తాలు.తరువాత నెల పుష్యమి కావడంతో శూన్యమాసంగా చెబుతాం. పెళ్లిళ్లు జరుగవు. దీంతో ఆయా ముహూర్తాల లోనే ఈ మార్గశిరంలో ఎక్కువగా పెళ్లిళ్లు జరుగుతాయి. వచ్చేనెల 4 నుంచి 15 వరకూ దివ్యమైన ముహూర్తాలున్నాయి. తరువాత 20, 22, 25న పెట్టుడు ముహూర్తాలు ఉన్నాయి.

- గోవిందవఝుల వెంకట రమణమూర్తి శర్మ,పురోహితుడు, ద్వారకాతిరుమల



పెళ్లి పనుల్లో బిజీ

ముహూర్తాలకు తగ్గట్టే పెళ్లిళ్లు వందల సంఖ్యలో జరుగనుండటంతో ఇప్పటికే జిల్లాలో చాలా వరకు కల్యాణమండపాలు బుక్ అయ్యాయి. ప్రధానంగా ద్వారకాతిరుమల క్షేత్రంలో ఈ ముహూర్తాల్లో ఎన్నో పెళ్లిళ్లు జరుగనున్నాయి.ఈ క్రమంలో ఇప్పటికే చాలా వరకు గదులు, సత్రాలు, కాటేజీలు. కల్యాణమండపాలు బుక్ అయ్యాయి. అలాగే కేటరింగ్, పచ్చిపూల మండపాలు, అలంకరణ, లైటింగ్, బాజా భజంత్రీలు, ట్రావెల్స్, పురోహితులకు మంచి డిమాండ్ కనిపిస్తున్నది. పెళ్లిబృందాల వారు తమ ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు.

మండపాలు ఫుల్..

రెండు నెలలుగా ముహూర్తాలు లేకపోవడంతో ఒక్క సారిగా పెళ్లి ముహూర్తాలు ఉండటంతో డిసెంబర్ నెలలో కల్యాణ మండపాలు దొరక్క పెళ్లి పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. దీనికి తోడు డిసెంబర్ నెలలో బలమైన ముహూర్తాలు కావడంతో ఆ ముహూర్తాలతో కళ్యాణ మండపాల ధరలు భారీగా పెంచేశారు. మండపాల ధరలు డిమాండ్‌ను బట్టి రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకూ పెంచేశారు. మండపాలలో పూల డెకరేషన్ కోసం భారీగా వెచ్చించాల్సిన పరిస్థితి. రూ.50 వేల నుంచి రూ.4 లక్షలకు పైగా డిమాండ్‌ను బట్టి పలుకుతున్నాయి. పురోహితులు దొరక్క చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఒక వేళ పురోహితులు దొరికినా వేలల్లో చదివించుకోవాల్సిన పరిస్థితి. దీంతో సామాన్యులకు పెళ్లిళ్ల ఖర్చు చాలా భారంగానే మారింది..



ముహూర్తాలివీ

డిసెంబరు 4వ తేదీరాత్రి 8.01,
తెల్లవారు జామున 4.39 గంటలకు
5 రాత్రి గం. 7.57 ని.లకు, తె.4.34 ని.లకు
6న రాత్రి 1.38కు, తె.4.30లకు,
7 రాత్రి 7.49, గం.8.32. తె.1.34 తె.4.29
8న రాత్రి 8.28 ని.లకు,
11 రాత్రి 8.16, తె.4.10లకు
12న రాత్రి 8.12 లకు
14 రాత్రి 8.04, తె.1.06, తె.4.29 ని.లకు
15న రాత్రి 8.00, తె.1.02 ని.లకు మంచి ముహూర్తాలు ఉన్నాయి..

ఈనెల 20న తె.3.36 ని.లకు, 22న రాత్రి గం.12.36 ని.లకు, తె.4.24 ని.లకు, 25న 12.24, తె.4.12 ని.లకు ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు.




క్రీడాజ్యోతి వెలిగిస్తున్న ఏపీఆర్‌జేసీ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్.. ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

క్రీడలతో వ్యక్తిత్వ వికాసంతో పాటు ఆత్మ విశ్వాసం

ఏపీఆర్‌జేసీ రాష్ట్ర క్రీడాపోటీలు ప్రారంభించిన కార్యదర్శి ప్రసన్న వెంకటేష్

పెదవేగి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : వ్యక్తిత్వ వికాసంతో పాటు విద్యార్థిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి క్రీడలు దోహద పడతాయని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ (ఏపీఆర్‌జేసీ) కార్యదర్శి వె.ప్రసన్న వెంకటేష్ అన్నారు. పెదవేగిలోని గురుకుల విద్యాలయంలో నిర్వహించనున్న ఏపీఆర్‌జేసీ విద్యాలయాల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను సంస్థ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్ గురువారం ఉదయం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక ధృఢత్వాన్ని పెంచి, మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడలకు సమప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విద్యార్థి ఔన్నత్యం పెరుగుతుందని చెప్పారు. ఉపాధ్యాయులు క్రీడలపట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులను గుర్తించి మరింత ప్రోత్సహించాలన్నారు.

టీవీలు, వీడియో గేమ్స్, స్మార్ట్ ఫోన్లల ప్రస్తుత కాలంలో శారీరక శ్రమ తగ్గడంతో శారీరక ధృఢత్వం లేక ఆరోగ్య సమ స్యలు కూడా చుట్టుముడుతున్నాయని చెప్పారు. విద్యార్థి ఉన్నత భవిష్యత్‌కు బాటలు వేస్తాయని, స్థిరమైన జీవితాన్ని ఏర్పరచుకోవడానికి క్రీడలు వేదికగా నిలుస్తాయని చెప్పారు. ఈ క్రీడా పోటీలకు రాష్ట్రంలోని నాలుగు జోన్లనుంచి 1200 మంది విద్యార్థులు హాజరయ్యారని సంస్థ రాష్ట్ర క్రీడా సమన్వయాధికారి కె.జయరాజు తెలిపారు. తొలుత క్రీడాకారుల గౌరవ వందనాన్ని ప్రసన్న వెంకటేష్ స్వీకరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పోలసానిపల్లి గురుకుల విద్యాలయం విద్యార్థినుల బ్యాండ్ ట్రూప్, ఆరుగొలను విద్యార్థుల బ్యాగ్ పైపర్ బ్యాండ్‌ట్రూప్‌లు ఈ పోటీల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంస్థ అకడమిక్ మానటరింగ్ అధికారులు ఎన్.సంజీవరావు, ఎ.మురళీకృష్ణ, బీవీ.మల్లేశ్వరరావు, ఏలూరు, తూర్పుగోదావరి, కృష్ణాజిల్లాల సమన్వ యాధికారులు ఎస్.భారతి, జి.వెంకటరావు, కె.ప్రేమావతి, పెదవేగి గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు మూడు జోన్ల సమన్వయాధికారులు, ఆయా పీడీలు పాల్గొన్నారు.





ఉత్సాహంగా కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు

ఏలూరు రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఆటల్లో చిన్నారుల ప్రతిభను వెలికి తీయడంలో భాగంగా గురువారం ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల మొదటి కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జెల్లా వీరభద్రరావు పుట్టినరోజును పురస్కరించుకుని పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. సుమారు 500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-8 నుంచి 18 వయసు విభాగాల బాలబాలికలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు చిన్న వయసు నుంచే క్రీడలపట్ల ఆసక్తి పెరగడానికి కిడ్స్ అథ్లెటిక్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. రాష్ట్ర పోటీల్లో కూడా పాల్గొని పతకాలు గెలుపొంది జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలపాలని తెలిపారు. ఈ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ విన్నర్‌గా ఏలూరు సెయింట్ థెరిస్సా గరల్స్ హైస్కూల్ విద్యార్థులు విజయం సాధించగా, కైకరం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులు రన్నర్‌గా నిలిచారు. అసోసియేషన్ కార్యదర్శి దేవరపల్లి ప్రసాద్ పర్యవేక్షించారు.



ప్రారంభ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి

క్రీడా కోటా 3 శాతం

క్రీడాకారుల్లో హర్షాతిరేకాలు

ఏలూరు రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఉద్యోగాల్లో క్రీడా కోటాను మూడు శాతానికి పెంచుతూ నిర్ణయం తీసు కోవడంపై క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో రెండు శాతంగా ఉన్న ఈ కోటాను ఇప్పుడు మూడు శాతానికి పెంచారు. దీనివల్ల క్షేత్రస్థాయిలో క్రీడాపోటీలకు హాజ రయ్యే వారికి మంచి అవకాశాలు లభించనున్నాయి. జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి అనేకమంది క్రీడా కారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపికవుతుండగా మరి కొందరు అంత ర్జాతీయ స్థాయిలోనూ తమ సత్తా చాటుతున్నారు. వైసీపీ హయాంలో కనీస సౌకర్యాలు కల్పించక పోవడంతో క్రీడాకారులకు సరైన ప్రోత్సాహకాలు కరువయ్యాయి. కూటమి ప్రభుత్వం తిరిగి క్రీడలకు పూర్వ వైభవం కల్పించి క్రీడాకారులను ప్రోత్సాహం అందజేయాలని నిర్ణయిం చింది. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ఇటీవల ప్రభుత్వం స్కూల్ గేమ్స్ నిర్వహిం చింది. వాలీబాల్, క్రికెట్, ఖోఖో, కబడ్డీ, టెన్నిస్, అథ్లెటిక్స్, బాల్‌బ్యాడ్మింటన్, చెస్ వంటి క్రీడల్లో తమ సత్తా చాటుకున్నారు. నూతన క్రీడావిధానంతో క్రీడలకు పూర్వ వైభవం వస్తుందని క్రీడానిపుణులు భావిస్తున్నారు. పారా స్పోర్ట్స్‌తో పాటు అందులకు సంబంధించి క్రీడలకు ప్రోత్సాహం ఇస్తామని పేర్కొంది. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయివరకు క్రీడా మైదా నాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రక టించడంతో క్రీడాకారుల్లో ఉత్సాహం నెలకొంది.

ఉత్సాహాన్ని ఇచ్చింది

ఆకాష్ సుందర్, క్రీడాకారుడు

చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తిచూపుతూ క్రీడల్లో రాణిస్తున్న విద్యా ర్థులకు చంద్ర బాబు పెంచిన మూడుశాతం కోటాతో క్రీడల్లో మరింత రాణించాలనే ఉత్సాహం కలుగుతోంది. ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది.



సద్వినియోగం చేసుకోవాలి

పీడీ పద్మలత

క్రీడల్లో మూడుశాతం కోటాను ప్రతి క్రీడాకారుడు సద్వినియో గించుకోవాలి. ఈ నిర్ణయంతో పాఠశాల స్థాయిలో రాణిస్తున్న క్రీడాకా రులను తీర్చిదిద్దడానికి మరింత అవకాశం కలిగింది. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు వస్తాయి.



గుర్తుందా మీకు..!

నాడు పల్లెల్లో రైతు ఇంట రాజసం..

వ్యవసాయానికి తోడు

నేడు యాంత్రీకరణతో కనుమరుగవుతున్న ఎండ్ల బండ్లు



జోడెడ్ల బండి గుర్తుందా.. నాడు గ్రామాల్లో రైతుల ఇంట ఉండేవి. అప్పట్లో మంచి ఎడ్లజత బండి ఉండటం సామాజిక హోదాగా భావించే వారు. రైతు కుటుంబాలు ఎడ్లను కన్నబిడ్డల్లా, బండిని జాగ్రత్తగా చూసుకునేవారు. పల్లెటూర్లలో ఎడ్ల బండిపై వెళుతూ మంచి అనుభూతిని పొందేవారు. పూర్వం రైతులకు చేదోడుగా ఉన్న ఎడ్ల బండ్లు యాంత్రిక విప్లవంతో కనుమరుగవుతున్నాయని ఆ తరం రైతులు చెబుతున్నారు. పశువుల ఎరువు పొలాలకు తరలించడం,వ్యవసాయ పనిముట్లు సాగు భూముల్లోకి తీసుకు వెళ్లేందుకు, పంటలు, వరిగడ్డి ఇళ్ళకు తెచ్చుకోవటానికి ఎడ్లబండ్లనే ఉపయోగించేవారు. ఎడ్లబండి లేకుండా వ్యవసాయం నడిచేది కాదు. ఇంకా పెళ్లిళకు,తీర్థయాత్రలకు ఎడ్లబండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవి. వీధిలో ఒక ఇంట్లో పెళ్ళి అయితే ఆ వీధిలో ఉండే ఎడ్లబండ్లు అన్నీ కట్టి తంతుకు తమ వంతు సహకారం అందించే వారు. క్షేత్రాలకు వెళ్లాలంటే గూడు కట్టి ఎండ్ల బండ్లను అలంకరించి వాటిలోనే ప్రయాణించేవారు.

ట్రాక్టర్లు వచ్చాక ...బండ్లు మాయం

వ్యవసాయంలోకి ట్రాక్టర్లు వచ్చాక ఎడ్లబండ్లు వాడకం క్రమంగా తగ్గుతూ వచ్చింది. 25 ఏళ్ళ క్రితం వరకు గ్రామాల్లో భూస్వాములకు, పెద్ద రైతులకు మాత్రమే ట్రాక్టర్లు ఉండేవి. చిన్న రైతులు ఎండ్లబండితోనే వ్యవసాయం చేసుకునే వారు. వ్యవసాయ యాంత్రీకరణకు ప్రాధాన్యం ఇవ్వడంతో గ్రామాల్లో వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, బ్యాంకులు రైతులకు ట్రాక్టర్లు కొనుగోలుకు రుణాలు ఇవ్వడంతో అన్ని ఊర్లలో ట్రాక్టర్ల సంఖ్య బాగా పెరిగింది. వ్యవసాయ పనులన్నిటికి ట్రాక్టర్లు అందుబాటులోకి వచ్చాయి. పశు గ్రాసం, కూలీల కొరత, తదితర కారణాల వలన రైతులకు పశుపోషణ భారమైంది. దాదాపు రైతులందరూ పశువులను అమ్మి వ్యవసాయ పనులన్నీ కిరాయి ట్రాక్టర్లతో చేయించుకుంటున్నారు. దీనితో ఎడ్లబండ్లకు కాలం చెల్లుతున్నది. ప్రస్తుతం చాట్రాయి మండలం లోని 18 గ్రామాల్లో కేవలం 10 ఎడ్లబండ్లు మాత్రమే మిగిలి ఉన్నాయి.

- చాట్రాయి

హేచరీలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

» మంత్రిని కలిసిన ఆక్వా రైతులు



రైతులతో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి

భీమవరం టౌన్, నవంబరు 28 (ఆంధ్ర జ్యోతి) : నాణ్యమైన విద్యుత్‌ను హేచరీలకు సరఫరా చేయాలని విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను తూర్పుగోదావరిజిల్లా నుంచి వచ్చిన ఆక్వా రైతులు కోరారు. గురువారం భీమవరం వచ్చిన ఆయనను కలసి సమస్యలు చెప్పుకున్నారు. విద్యుత్ సరఫరాలో వస్తున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు. సీజనల్ సబ్సిడీపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరిన పలు హేచరీల యాజమానులు కోరారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ సరఫరాకు రైతులకు హామీ ఇచ్చారు. లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాం తాలపై దృష్టి పెట్టాలని అధికారులకు మంత్రి సూచించారు. విద్యుత్ సరఫరా అవసరానికి తగినట్లు కొత్త సబ్ స్టేషన్లను గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. హేచరీల యాజమానులపై ఆర్థిక భారం పడకుండా సమస్యపై నివేదిక కోరారు. దీనిపై ఇప్పటికే అసెంబ్లీలో చర్చించినట్లు రైతులకు వివరించారు. త్వరలోనే ఆక్వా రైతుల సమస్యలపై సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు. అదే విధంగా దెయ్యాల తిప్ప మచ్చగడదిబ్బనుంచి వచ్చిన పలువురు రైతులు మాట్లాడుతూ తమ చెరువులకు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవాలంటే ఆధిక భారం కావటంతో ఇబ్బందులు పడుతున్నామని అందు వల్ల ఒక ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ముగ్గురు రైతులకు కనెక్షన్ ఇచ్చేలా చూడాలని కోరారు. దీనిపై ఆలోచన చేస్తామని హామి ఇచ్చారు. మంత్రితోపాటుగా జిల్లా ట్రాన్స్‌కో ఎస్‌ఈ రఘునాథ బాబు, ఈఈ వెంకటేశ్వర రావు, నరసాపురం డీఈ మధుకుమార్, తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురం డీఈ ప్రభాకరం, జగ్గంపేట డీఈ వీరభద్రం పాల్గొన్నారు.

నేటి నుంచే బి ఫార్మసీ కౌన్సెలింగ్

భీమవరం ఎడ్యుకేషన్, నవంబరు 28 (ఆంధ్ర జ్యోతి): బి ఫార్మసీలో చేరేందుకు ఏపీఈఏపీ సెట్ 2024 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు శుక్రవారం నుంచి కౌన్సెలింగ్ మొదలుకానుంది. ఎంపీసీ విద్యార్థులకు ఒకసారి కౌన్సెలింగ్ బైపీసీ విద్యార్థులకు మరోసారి కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉంది. అలాంటిది ఈ ఏడాది కౌన్సెలింగ్ ఆలస్యం అవడం వలన రెండు గ్రూపుల విద్యార్థులకు ఒకే సారి కౌన్సెలింగ్‌ను ప్రభుత్వం ప్రకటించింది. అయితే ముందు మూడు రోజులు ఎంపీసీ విద్యార్థులకు ఫీజు చెల్లింపు మొదలై కళాశాలల ఎంపిక చేసేలా అవసరం ఇచ్చారు. బైపీసీ వారికి 7రోజులు కౌన్సెలింగ్ సాగనుంది. రెండు గ్రూపులకు తేదీలు వారీగా ఈనెల 29న మొదలైన కౌన్సెలింగ్ ఆప్షన్ మార్పు డిసెంబర్ 8వ తేదీతో ముగుస్తుంది. సీట్లు కేటాయింపు ఎంపీసీ విద్యార్థులకు 4వ తేదీన జరుగుతుంది. బైపీసీ విద్యార్థులకు 11 తేదీన కేటాయిస్తారు.

ఎంపీసీ కౌన్సెలింగ్ ఇలా..

కౌన్సెలింగ్‌లో ఆన్‌లైన్‌లో విద్యార్థులు ఈనెల 29, 30 తేదీలలో ఫీజు చెల్లింపు చేయాలి. సర్టిఫికెట్స్ పరిశీలన ఈనెల 29 నుంచి వచ్చేనెల 1వ తేదీ వరకు చేసుకోవాలి. ఇదే తేదీలలో కళాశాలల ఎంపిక చేసుకోవాలి. ఒక వేళ కళాశాల మార్చుకోవాలంటే 2వ తేదీన మార్చుచేసుకోవచ్చు. 4వ తేదీన సీట్లు కేటాయిస్తారు. 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఎంపికైన కళాశాలలో రిపోర్ట్ చేసుకోవాలి. 5వ తేదీ నుంచి కళాశాలలో తరగతులు ప్రారంభం అవుతాయి.

బైపీసీ కౌన్సెలింగ్ ఇలా..

ఈనెల 30 తేదీ నుంచి వచ్చే నెల 5 తేదీ వరకు ఫీజు చెల్లింపులు చేసుకోవాలి. వచ్చే నెల 2 తేదీ నుంచి 6 వరకు సర్టిఫికెట్స్ పరిశీలన ఉంటుంది. 3వ తేదీ నుంచి 7 వరకు కళాశాలల ఎంపిక ఆప్షన్ చేసుకోవాలి. 8వ తేదీన ఆప్షన్ మార్పు చేసుకోవచ్చు. 11వ తేదీన సీట్లు కేటాయింపు చేస్తారు. కళాశాలలో రిపోర్టింగ్ 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు చేసుకోవాలి. 12వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి.

బడుగుల ఆశాజ్యోతి పూలే



వేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్

ఏలూరుసిటీ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఏలూరులోని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక అసమానతలను రూపు మాపటానికి కృషి చేసిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. జ్యోతిరావు పూలేను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె కోరారు. ఏలూరు 23వ డివిజన్ కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, బీసీ నాయకులు పామర్తి అచ్యుత్ గౌడ్, బీసీ ఉద్యోగ సంఘ నాయకులు విఠల్ కుమార్ పాల్గొన్నారు.

పూలే విగ్రహానికి పూల మాల



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆర్జీయూకేటీ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

నూజివీడు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) :ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి ఆర్జీయూకేటీ రోబోటిక్స్ ఫర్ అటానమస్ నావిగేషన్ సిస్టమ్స్‌పై స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆర్జీయూకేటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ్ కుమార్, యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఎస్.అమరేంద్రకుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి గోడపత్రికను వారు గురువారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ డిసెంబర్ 10వ తేదీ నుంచి 14 వరకు ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించటం జరుగుతుందని, ఇందులో 50మంది అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, అనంతరం 400 మంది విద్యార్థుల కోసం నాలుగు క్యాంపస్‌లలో శిక్షణ అందించేందుకు ఈ అధ్యాపకులు కృషి చేస్తారన్నారు. ఈ స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో పాల్గొనే విద్యార్థులు 9949860571కు సంప్రదించవచ్చని వారు తెలిపారు.

యువకుడి అనుమానాస్పద మృతి

ఆగిరిపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన ఆగిరిపల్లిలో చోటు చేసుకున్నది. పోలీసుల సమాచారం మేరకు ఆగిరిపల్లికి చెందిన ఊటుకూరు ప్రవీణ్ కుమార్ (19) కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తుండగా ఈనెల 26 నుంచి కనబడక పోవటంతో చుట్టుపక్కల గాలించగా బుధవారం నగరపేటలో నిరుపయోగంగా ఉన్న బావిలో ప్రవీణ్‌కుమార్ మృతదేహం లభించింది. మృతుడి తల్లి కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శుభశేఖర్ తెలిపారు. మద్యం మత్తులో బావిలో పడిపోయి ఉండవచ్చు అని పోలీస్ వర్గాలు తెలిపాయి.

వృద్ధుడి గల్లంతు

ఉంగుటూరు,నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన ఉంగుటూరులో స్నానానికి కాలువ రేవులో దిగిన యర్రారపు గంగరాజు(63)అనే వ్యక్తి గల్లంతయ్యాడు. ఇతని మృతదేహం కోసం గాలిస్తున్నారు.

వేరువేరు చోట్ల వరి గడ్డి దగ్ధం

కైకలూరు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): వేర్వేరు చోట్ల రెండు అగ్నిప్రమాదాల్లో సుమారు రూ.3లక్షల విలువైన గడ్డివాములు దగ్ధమయ్యాయని అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతికుమార్ అన్నారు. తామరకొల్లు శివారు గంగులవానిగుంటలో రెండు ఎకరాల గడ్డివాము గురువారం దగ్ధమైంది. కోరుకొల్లులో జడ్డు వెంకటేశ్వరరావుకు చెందిన ఐదు ఎకరాల గడ్డివాముకు మంటలు అంటుకోవడంతో అగ్నిమాపకశాఖ అధికారులు అదుపుచేశారు. అప్పటికే చాలావరకు గడ్డివాము దగ్ధమైంది. లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన వరిగడ్డి దగ్ధమవడంతో రైతులు లబోదిబోమన్నారు.

అనుమతుల్లో వెసులుబాటు.. నిర్మాణాలు సులభతరం

» కసరత్తు చేస్తున్న ప్రభుత్వం
» కొత్త సంవత్సరం నుంచి సింగిల్ విండో విధానం
» ఇక రియల్ జోష్



భీమవరం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టణాల్లో నిర్మాణాలు చేపట్టాలంటే వ్యయప్రాసలతో కూడిన పని. అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చెయ్యాలి. ప్రజా ప్రతినిధులను పసన్నం చేసుకోవాలి. అప్పుడే అనుమతుల నుంచి నిర్మాణాల దాకా అన్ని సవ్యంగా సాగుతాయి. లేదంటే కొర్రివేస్తారు. ప్రజా ప్రతినిధులను కలుసుకోవాలని అధికారులలే సూచిస్తారు. ఐదేళ్ళు ఇటువంటి దందాలు అడ్డు అదుపు లేకుండా పోయింది. అటువంటి కష్ట, నష్టాలు లేకుండా అనుమతులు పొందేలా కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చెయ్యనున్నారు. ఆన్‌లైన్‌లో నగదు చెల్లింపులు, ప్లాన్ నమోదు చేసుకుంటే చాలు 15 ఎత్తు మీటర్ల భవనాలకు ఎటువంటి అనుమతులు అవసరంలేదు. అంతకు మించిన వాటికి పునాదులు వేసిన తరువాత ప్లాన్ పెట్టుకునే అవకాశాలను కల్పించనున్నారు. లైసెన్సు సర్వేయర్లు ఆన్‌లైన్‌లో ప్లాన్ నమోదు చెయ్యాలి. నిర్మాణదారులు ఆన్‌లైన్‌లో నగదు చెల్లించిన తరువాత ప్లాన్ ఆమోదం పొందుతుంది. ప్రత్యేక టాస్క్‌ఫోర్సు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తుంది. ప్లాన్ అనుగుణంగా నిర్మాణాలు లేకపోతే సర్వేయర్ లైసెన్సలను రద్దు చేస్తారు. అంతా సవ్యంగా ఉంటే నిర్మాణాలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు దీని వల్ల అధికారుల చుట్టు తిరిగే పరిస్థితి ఉండదు. కూటమి ప్రభుత్వం ఆదిశ గా ప్రయత్నాలు ప్రారంభించింది.

పన్నులు వెయ్యాలన్నా సిఫార్సులే

ప్రస్తుతం భవన నిర్మాణాలు చేపట్టాలంటే చాలా ఖాళీ స్థలాలకు పన్ను వెయ్యాలి. పన్ను వెయ్యాలని అధికారుల వద్దకు వెళితే సకాలంలో చర్యలు తీసుకోవటంలేదు. రోజులు తరబడి తిరగాల్సి వస్తోంది. ప్రజా ప్రతినిధులు సిఫార్సులు కావాలంటూ మునిసిపల్ రెవెన్యూ అధికారులు చెప్పే పరిస్థితి నెలకొంది. కానీ భవన నిర్మాణ ప్లాన్ తెచ్చుకున్నప్పుడు ఖాళీ స్థలాలకి కూడా ఆన్‌లైన్‌లో పన్ను చెల్లించుకునే అవకాశం ఉంది. నిర్మాణ దారులు ఇది తెలియక మునిసిపల్ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. అప్పుడే పన్నులు వేస్తున్నారు. తరువాత ప్లాన్‌లు పెట్టుకుంటున్నారు. ఇటువంటి కష్టాలను తొలగించేందుకు కూటమి ప్రభుత్వం కొత్త విధానంతో ముందుకు రానుంది. పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు సన్నహాలు చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలో కి రావటంతో నిర్మాణదారుల్లోను ఆశలు పెంచింది. జిల్లాలో ఖాళీ స్థలాల పూడిక చేపడేతున్నారు. లే- అవుట్‌లు వేసేందుకు కసరత్తు చేస్తున్నారు. లే- అవుట్‌ల నిబంధనలల్లోను సరళతరం చెయ్యనున్నారు. రహదారులకు వెసులు బాటు కల్పించనున్నారు. దీని వల్ల అధికారిక లే- అవుట్‌లు వేసే అవకాశం ఉంది.

టీడీఆర్ బాండ్లపై వెసులుబాటు

వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీఆర్ కుంభకోణాలు సర్వసాధారణమైపోయాయి. తణుకు, తాడేపల్లిగూడెం మునిసిపాలిటీల్లో కోట్లాది రూపాయలు చేతులు మారాయి. వైసీపీ నేతల జేబులు నింపాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని టీడీపీ కూటమి ప్రభుత్వం టీడీఆర్ బాండ్ల జారీని నిలిపి వేసింది. ఇప్పుడు టీడీఆర్ బాండ్ల పైన స్థల యజమానులకు వెసులు బాటు ఇచ్చేలా నిర్ణయం తీసుకుంది. మాస్టర్ ప్లాన్‌ల రహదారి సరిహద్దులో నిర్మాణాలు చేపడితే మునిసిపాలిటీకి స్థలం ఇవ్వాలి. అందుకు 4 రెట్లు విలువైన బాండ్లను స్థల యజమానులకు ఇస్తోంది. దానిని ఇతరులకు విక్రయించుకునే అవకాశం ఉంది. అయితే బాండ్లు అవసరం లేదనుకునేవారు సదరు మాస్టర్ ప్లాన్‌కు అనుకునే అదనపు నిర్మాణాలు చేపట్టుకోవటానికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. దీని వల్ల టీడీఆర్ బాండ్ల అక్రమాలకు చెక్ పడనుంది.

బీఆర్‌ఎస్‌కు ఎదురుచూపు

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతిసారి భవనాల క్రమబద్ధీకరణకు అవకాశం ఇస్తోంది. నిబంధనలు అతిక్రమించి భవనాలు నిర్మించినట్లేయితే జరిమానాల రూపంలో చెల్లించి క్రమబద్దీకరించుకోవటానికి ప్రభుత్వం బీఆర్ఎస్‌ను అమలు చేస్తోంది. ఇప్పుడు కూడా ఆ పాత బీఆర్ఎస్ పథకం కోసం నిర్మాణాదారులు ఎదురు చూస్తున్నారు. ఎంతో మంది దరఖాస్తులు చేసుకోవటానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ ద్వారా మునిసిపాలిటీలకు ఆదాయం లభించనుంది. పట్టణాల అభివృద్ధికి అవకాశం ఉంటుంది. మునిసిపల్ అధికారులు కూడా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు.

క్రైమ్ కార్నర్

కువైట్‌లో గుండె పోటుతో మృతి



చిన్నబాబు (ఫైల్)

పెనుగొండ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జీవనోపాధి నిమిత్తం కువైట్ దేశం వెళ్లిన ఒక వ్యక్తి మృతి చెందాడు. పెనుగొండ మండలం దేవ గ్రామానికి చెందిన గూనపాటి చిన్నబాబు (40) ఆరు సంవత్సరాలుగా కువైట్ దేశంలో ఒక కంపెనీలో పని చేస్తున్నారు. చిన్నబాబు మూడు నెలల క్రితం దేవ గ్రామం వచ్చారు. తర్వాత కువైట్ లో గల కంపెనీకి వెళ్లారు. ఈ నెల 27వ తేదీన గుండె నొప్పితో మృతి చెందినట్లు భార్యకు సమాచారం వచ్చింది. చిన్నబాబు ఆకస్మికంగా మృతి చెందడంతో దేవ గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహం కువైట్ నుంచి రావాల్సి ఉందని బంధవులు తెలిపారు.

గోదావరిలో పడి వ్యక్తి మృతి

యలమంచిలి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గంగడపాలెం గ్రామానికి చెందిన పొన్నమండ శ్రీనివాస్(38) చేపల వేటకు వెళ్లి పడవలోంచి ప్రమాదవశాత్తు గోదావరిలో పడి మృతి చెందినట్లు ఎస్‌ఐ కె.గుర్రయ్య తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చేపలవేట వృత్తిగా జీవనం సాగించే శ్రీనివాస్ గురువారం ఉదయం పడవపై గోదావరిలో చేపలవేటకు వెళ్లాడు. గోదావరిలో ఒకవ్యక్తి మునిగిపోతున్న విషయాన్ని గమనించిన ఒక స్థానికుడు గ్రామస్తులకు చెప్పడంతో పలువురు మత్స్యకారులు వెళ్లి గట్టుకు తరలించగా అప్పటికే శ్రీనివాస్ మృతి చెందాడు. మృతుని భార్య వెంకటరమణ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పంచాయతీ సెక్రటరీ, కుటుంబ సభ్యులపై చీటింగ్ కేసు

ఏలూరు క్రైం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఇంటిని తొలుత తనకా పెట్టి ఆపై విక్రయ రిజిస్ట్రేషన్ చేసి మళ్ళీ ఫోర్జరీ సంతకాలతో తమ పేరుపై మార్చుకుని మోసగించిన పంచాయతీ సెక్రటరీ అతని తల్లి, వదినలపై ఏలూరు త్రి టౌన్ పోలీస్ స్టేషన్‌లో చీటింగ్ కేసు నమోదైంది. పెదపాడు పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీగా పనిచేస్తున్న సత్తినపల్లి వినయ్‌కుమార్ తల్లి కృష్ణవేణి పేరుమీద ఏలూరు వట్లూరు పరిధిలోని ఇంద్రప్రస్థాలో ఇల్లు ఉంది. ఆ ఇంట్లోనే ఉంటున్నారు. వినయ్‌కుమార్ సోదరుడు పలు అప్పులు పెట్టి అతను అదృశ్యమయ్యాడు. ఆ ఇంట్లో వినయ్‌కుమార్, అతని తల్లి కృష్ణవేణి, వదిన సాయిదుర్గలు ఉంటున్నారు. ఆ ఇంటిని గతంలో సత్రంపాడుకు చెందిన కె జ్యోతిర్మయికి తనకా రిజిస్ట్రేషన్ చేశారు. తాము అప్పు తీర్చలేమని మరో రూ.20 లక్షలు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పడంతో ఆ ఇంటిని రిజిస్ట్రేషన్ జ్యోతిర్మయి చేయించుకుని సొమ్ములు చెల్లించారు. అయితే కొద్ది రోజుల తరువాత ఇల్లు ఖాళీ చేస్తామని చెప్పడంతో వారి మాటలు నమ్మిన జ్యోతిర్మయి ఒప్పుకున్నారు. పంచాయతీ పంపు, కరెంటు బిల్లు జ్యోతిర్మయి పేరుమీద మార్చుకున్నారు. ఆమెకు తెలియకుండానే మళ్ళీ తిరిగి పంచాయతీ పంపును, కరెంటు బిల్లును కృష్ణవేణి పేరుమీదకు మార్చేసుకున్నారు. అంతే కాకుండా ఆ ఇల్లు తమదే నంటూ కోర్టులో కేసు వేశారు. తాము ఎలాంటి సంతకాలు పెట్టకుండా ఫోర్జరీ సంతకాలతో నకిలీ నోటరీలు తయారు చేసి కరెంటు ఆఫీస్‌కు, పంచాయతీ కార్యాలయానికి ఇచ్చి వారి పేరు మీద మార్చుకున్నారంటూ త్రి టౌన్ పోలీసులకు జ్యోతిర్మయి ఫిర్యాదు చేయడంతో పెదపాడు పంచాయతీ కార్యదర్శి సత్తినపల్లి వినయ్‌కుమార్, తన తల్లి కృష్ణవేణి, వదిన సాయిదుర్గలపై త్రి టౌన్ సీఐ ఎస్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్‌ఐ కె ప్రసాద్ చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పుట్టకుండానే అమ్మకానికి బిడ్డ

- వైద్య ఖర్చులకు నగదు చెల్లింపు
- డెలివరీ కావడంతో తీసుకెళ్లడానికి విజయవాడ నుంచి వచ్చిన మహిళ
- అడ్డుకున్న పోలీసులు..
- ఐసీడీఎస్ అధికారుల విచారణ

జంగారెడ్డిగూడెం, నవంబరు 28 (ఆంధ్ర జ్యోతి): పేదరికం జయించలేక కన్నబిడ్డను అమ్ముకోవడానికి ప్రయత్నించారో లేక అదే వృత్తిగా పెట్టుకున్నారో తెలియదు గానీ అమ్మ కడుపు నుంచి రాకముందే బేరం మాట్లాడుకున్న దంపతులు బిడ్డ పుట్టగానే ఓ మహిళకు అప్పగించడానికి సిద్ధపడిన ఘటన జంగారెడ్డిగూడెంలో ఆలస్యంగా వెలుగుచూసింది. పురిటి బిడ్డను తీసుకువెళ్లడానికి ప్రయత్నించిన ఓ మహిళను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబీ కమల చొరవతో ఆసుపత్రి సిబ్బంది పోలీసులు అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం వేళ్ళచింతలగూడెం గ్రామానికి చెందిన కొయ్య చినబాబు ద్వారకాతిరుమల మండలం తిమ్మనపాలెం గ్రామానికి చెందిన గౌరీని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. కులాంతర వివాహం కావడంతో గౌరీ వైపు బంధువులు వీరిని పట్టించుకోవడం లేదు. వివాహం అనంతరం వీరు ఐదుగురు పిల్లలను కన్నారు. ఈ నెల 26వ తేదీ రాత్రి పదిగంటల ప్రాంతంలో గౌరీ ఐదవ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం ఆసుపత్రి వైద్యులు పిల్లలు పుట్టకుండా ఆమెకు సిజేరియన్ చేశారు. బిడ్డ పుట్టిన కొద్ది గంటలకే విజయవాడ బెంజ్‌సర్కిల్ కు చెందిన లక్ష్మి అనే మహిళ పుట్టిన మగబిడ్డను తీసుకువెళ్ళడానికి బిడ్డ తల్లిదండ్రులతో మాట్లాడుతుండగా విన్న సిబ్బంది వెంటనే ఆ విషయాన్ని ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బేబీ కమలకు సమాచారమందించారు. వెంటనే ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రికి వచ్చిన పోలీసులు మహిళను విచారించగా విస్తుపోయే విషయాలు చెప్పింది.





బాలింత గౌరీ, తండ్రి చినబాబును విచారిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

తన సోదరికి పిల్లలు లేక పోవడంతో పెంచుకోవడానికి ఈ బిడ్డను తమకు ఇస్తానన్నారని గత కొంతకాలం నుంచి మందులకు, వైద్యానికి రూ.20 వేలు ఇచ్చినట్లు ఆమె తెలిపింది. అందుకే బిడ్డను తీసుకువెళ్ళడానికి వచ్చినట్లు చెప్పింది. తల్లిదండ్రులకు ఇష్టపూర్వకంగా బిడ్డను ఇచ్చినా చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలి గానీ ఇలా అప్పుడే పుట్టిన పసికందును తీసుకువెళ్ళడం చట్టరీత్యా నేరమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబీ కమల ఆ మహిళను హెచ్చరించారు. దీంతో పోలీసులు ఆ మహిళను గద్దించి ఆసుపత్రి నుంచి పంపించి వేశారు.

ఐసీడీఎస్ సీడీపీవో విచారణ

ఐసీడీఎస్ సీడీపీవో పి.బ్యూలా సిబ్బందితో పసిబిడ్డ తల్లిదండ్రులు చినబాబు, గౌరీలను విచారించారు. చట్టప్రకారమే దత్తత ఇవ్వాలి కానీ సొంత పిల్లలైనంత మాత్రాన ఎవరికి పడితే వారికి ఇవ్వడానికి వీలు లేదని హెచ్చరించారు. ఇదిలావుండగా నాలుగో బిడ్డ పండుబాబు ప్రస్తుతం తల్లిదండ్రుల వద్ద లేడు. ఎక్కడ ఉన్నడో తీసుకురావాలని ఐసీడీఎస్ అధికారులు కోరారు. పిల్లలను పేదరికం కారణంగా పోషించలేక పోతే స్త్రీ,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సంరక్షణ కేంద్రాలలో చేర్పిస్తామని తెలిపారు.

దొంగల ముఠా కలకలం

- భీమవరంలో తొమ్మిది మంది అరెస్టు.. ముగ్గురు పరారీ
- రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, మారణాయుధాలు స్వాధీనం

భీమవరం క్రైం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): వ్యాపారంలో నష్టం వచ్చిన ఒక వ్యక్తి ధనవంతుల నివాసాల్లో దొంగతనం చేయాలని ఒక ముఠాను ఏర్పాటు చేసి దోచుకునే ప్రయత్నం చెయ్యగా పోలీసులకు పట్టుబడ్డారు. భీమవరంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి వివరాలు వెల్లడించారు. కాకినాడ జిల్లా పెదపూడి మండలం రాజపూడి గ్రామానికి చెందిన గంపల ఆనందబాబు వ్యాపారంలో నష్టాలు రావడంతో ఇక వ్యాపారం వల్ల లాభం లేదని ఎక్కడైనా ధనవంతుల ఇళ్ళల్లో దొంగతనాలు చేసి విలాసవంతంగా బ్రతకాలనే ఉద్దేశంతో భీమవరం రెండవ పట్టణంలోని వంశీకృష్ణనగర్ ఏరియాలో ఉన్న వేగేశ్న రంగరాజు అనే వ్యక్తి నివాసాన్ని ఎంచుకున్నాడు. ఆనందబాబు స్నేహితుడు అయిన బత్తిన రవీంద్రకుమార్‌ను కలుసుకుని ఒక పథకం ప్రకారం ఆ ఇంటిని దోచుకోవాలని చెప్పడంతో పాటు ఇంట్లో ఎవరైనా అడ్డు వచ్చినా కూడా హతమార్చాలని చెప్పాడు. దీంతో రవీంద్రకుమార్ అతని స్నేహితుడైన గోనిపాటి నానికి విషయం చెప్పగా అతను రాజమండ్రి, కాకినాడకు చెందిన కొందరిని బరిలోకి దింపేందుకు సిద్ధమయ్యారు. మొత్తం 12 మంది కలిసి ఒక పథకాన్ని రచించుకుని దోచుకోవాలనుకుంటున్న ఇంటిని రెక్కీ చేశారు.

అరెస్టు అయిన వారి వివరాలు

కాకినాడ జిల్లా పెదపూడి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన గంపల ఆనంద్‌బాబు, కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వికె రాయపురం గ్రామానికి చెందిన బత్తిన రవీంద్రకుమార్, గోనుపాటి నానిబాబు, రాజమండ్రి, సింహాచలం నగర్‌కు చెందిన దడాల శివశంకర్, గుంట రత్నకుమార్, దొంతుమల్ల శ్యామ్, రాజమండ్రి వెంకటస్వామి స్వామి నగర్‌కు చెందిన ఉప్పకుమార్ రాజు, రాజమండ్రి మున్సిపల్ కాలనీకి చెందిన గంటశాల భవానిశంకర్, రాజమండ్రి సింహాచలం నగర్‌కు చెందిన నొక్కు నానిబాబును అరెస్టు చేశారు. పరారీలో కాకినాడకు చెందిన దార్తి దుర్గానషిన్, గెద్దాడ శ్యామ్ సత్యవరప్రసాద్, రాజమండ్రికి చెందిన చింటూ ఉన్నారని తెలిపారు.



దొంగలను అరెస్టు చేసి వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ అద్నాన్ నయీం అస్మి (ఇన్‌సెట్‌లో) పోలీసులు స్వాధీనం చేసుకున్న మారణాయుధాలు

వంశీకృష్ణనగర్‌లో రెండు సార్లు రెక్కీ

వంశీకృష్ణ నగర్‌లో ఉన్న వేగేశ్న రంగరాజు నివాసం వద్ద ఈనెల 10వ తేదీన రెండుసార్లు రెక్కీ నిర్వహించారు. పూర్తిగా అవగాహనకు వచ్చాక ఈనెల 23వ తేదీ రాత్రి సుమారు 2గంటల ప్రాంతంలో రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలపై బయలుదేరి వచ్చారు. సుత్తులు, గుణపాలు, కత్తులు, ఇనపరాడ్లు వారిని గుర్తు పట్టకుండా ఉండేందుకు మంకీ క్యాప్‌లు, గ్లౌజులు, నల్లటి టీషర్టులు తీసుకుని వచ్చారు. అయితే ఆ సమయంలో వాచ్‌మెన్, ఇంటి యజమాని గట్టిగా కేకలు వెయ్యడంతో వారు అక్కడ నుంచి పారిపోయారు. ఆతర్వాత ఇంటి యజమాని వేగేశ్న రంగరాజు టూటౌన్ పోలీసులకు ఈనెల 24వ తేదీన ఫిర్యాదు చేశారు.

రెండోసారి దొంగతనానికి ప్రయత్నం

ఆరోజు దొంగతనం చెయ్యడానికి కుదరకపోవడంతో మరలా రెండవ సారి ఈనెల 27వ తేదీన ఆ పన్నెండు మందిలో తొమ్మిది మంది భీమవరంలోని ఎస్ కన్వెన్షన్ రోడ్డు దగ్గర తిరుగుతూ ఉండగా అప్పటికే వారిపై కన్నేసి ఉంచిన టూటౌన్ సీఐ కాళీచరణ్ చాకచక్యంగా సిబ్బందితో కలిసి ఆ తొమ్మిది మందిని అరెస్టు చేసి 2 కార్లు, 2 బైక్‌లు, కత్తులు, సుత్తులు, రాడ్లు, మాస్కులు, గ్లౌజులు, తాడు స్వాధీనం చేసుకున్నారు.

స్టేషన్ ఆవరణలోనే దాక్కున్నాడు..

పోలీసుల హైరానా

ఏలూరు క్రైం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఒక వ్యక్తిని చెక్‌బౌన్స్ కేసులో పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకు వెళ్ళారు. స్టేషన్‌లో ఆ వ్యక్తి ఒక మూల నక్కి ఉండడంతో కొన్ని గంటలపాటు పోలీసులు హైరానా పడ్డారు. అతనిని కనుగొని వెంటనే అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. ఏలూరు అటవీ శాఖలో పనిచేసే వనమాటి సుబ్రహ్మణ్యంపై ఎన్‌ఐయాక్టులో నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఏలూరు టూటౌన్ పోలీసులు అతనిని గురువారం అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకువెళ్ళారు. స్టేషన్‌లో బయట కూర్చున్న అతను వెంటనే మెట్ల పైనుంచి స్టేషన్ భవనంపైకి వెళ్ళి దాక్కున్నాడు. దీంతో పోలీసులు అతను పారిపోయాడేమోనని భావించి విస్తృతంగా గాలించారు. చివరకు 5.30 గంటల ప్రాంతంలో ఆ బిల్డింగ్ పైనున్నట్లు గుర్తించి వెంటనే అరెస్టు చేసి వైద్య పరీక్షలు నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకు వచ్చి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు.

సీఎం సహాయ నిధి కోసం వినతి



ఎమ్మెల్యే చంటికి సమస్యలు వివరిస్తున్న మహిళ

ఏలూరు టూ టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి నుంచి పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చంటి అన్నారు. బడేటి క్యాంపు కార్యాలయంలో గురువారం ఎన్టీఆర్ వైద్య చికిత్స నుంచి సహాయం అందించాలని పలువురు ఎమ్మెల్యే చంటికి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కోడ్ ఉన్నందున వైద్యం అందించేందుకు వీలుపడదని ఎన్నికల కోడ్ అనంతరం నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.బాలాజీ, సీహెచ్.వెంకటరత్నం, కిషోర్, శివప్రసాద్, చల్లా ప్రసాద్, పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలించిన ఎమ్మెల్యే



పూళ్ళలో రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

భీమడోలు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పూళ్ళలో ఉపాధి హామీ నిధులు రూ.60 లక్షలు, ఎంఎంపురంలో రూ.70 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్ల పనులను ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు గురువారం పరిశీలించారు. రోడ్ల నిర్మాణ నాణ్యతను పాటించి నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

● ఉంగుటూరు : కైకరంలో ఉపాధి హామీ నిధులు రూ.70 లక్షలతో నిర్మిస్తున్న రహదారులను ఎమ్మెల్యే ధర్మరాజు పరిశీలించారు. సర్పంచ్ సలగల గోపి, ఎంపీటీసీ సీహెచ్ సత్యవాణి, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



వినతులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

పెదవేగి, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. దుగ్గిరాల కార్యాలయంలో గురువారం వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు అందించిన ప్రజలతో ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనులు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కూడా వైద్య సేవల ఖర్చులను అందిఅస్తుందన్నామన్నారు. పార్టీ నాయకులు బి.సుధాకర్, టి.సత్యనారాయణ, ఎం.నారాయణప్రసాద్, ఎన్.నాగరాజు, టి.జమలయ్య పాల్గొన్నారు.

ఎస్‌సీ రైల్వే బోర్డు మెంబర్‌గా సక్కుకుమారి



దెందులూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యురాలిగా చల్లచింతల పూడికి చెందిన జడ్పీటీసీ మాజీ సభ్యురాలు ముమ్మడి సక్కుకుమారి ఎంపికయ్యారు. పోతునూరులో జరిగిన యాదవ సంఘం వన సమారాధనలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముమ్మడి చింతయ్య సతీమణి సక్కుకుమారిని, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ పెనుబోయిన మహేష్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. యాదవ్ సంఘం నాయకులు ఎస్.లక్ష్మణ్, డి.వెంకటేశ్వరరావు, సీహెచ్.ధర్మారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు సక్కుకుమారి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం

డీఎల్ఎస్ఏ సభ్యునిగా విజయ్‌కుమార్



ఏలూరు క్రైం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యునిగా, ఏలూరు బార్ గౌరవాధ్యక్షులు, సీనియర్ న్యాయ వాది అబ్బినేని విజయ్‌కుమార్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్‌గా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ప్రధాన కార్యదర్శిగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ముగ్గురు నామినేటెడ్ సభ్యులలో ఒక సభ్యునిగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంప్రదింపులతో రాష్ట్ర ప్రభుత్వం ఒక సభ్యుడిని నియమిస్తుంది. ఆ సభ్యునిగా విజయ్‌కుమార్‌ను నామినేటెడ్ చేశారు. న్యాయవాది, సీనియర్ న్యాయవాది విజయ్ కుమార్ 2016 నుంచి 2023 వరకూ ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడి గాను, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షుడిగాను కొనసాగారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఏలూరు బార్ గౌరవాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి తమ వంతు కృషి చేస్తానన్నారు.

ఎస్సీలుగా గుర్తించాలి

బుట్టాయగూడెం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): దళిత క్రిస్టియన్లను ఎస్సీలుగా గుర్తిస్తూ చట్టం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సురేష్, ఎ.ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. మతం మారినంత మాత్రన కుల వివక్ష పోలేదని అంటరానితనం కొనసాగుతూనే ఉందన్నారు. భారత రాజ్యాంగంలో దళితులకు కల్పించిన మౌలిక హక్కులను మతంతో నిమిత్తం లేకుండా అందరికీ వర్తించేలా చట్టాన్ని సవరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

4 నుంచి సుబ్రహ్మణ్యేశ్వరుని కల్యాణోత్సవాలు

ప్రారంభమైన ఏర్పాట్లు

ద్వారకాతిరుమల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి క్షేత్ర ఉపాలయమైన వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో వచ్చే నెల 4 నుంచి స్వామివారి కల్యాణ మహోత్సవాలు వైభవంగా ప్రారంభం కానున్నాయి. వచ్చే నెల 10 వరకూ జరుగనున్న ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందు నిమిత్తం ఏర్పాట్లను గురువారం ప్రారంభించారు. స్వామివారి తిరు



తిరువీధిసేవకు వాహనానికి రంగులు వేస్తున్న సిబ్బంది

వీధి సేవలకు గాను వాహనాలను, ద్వారాలను రంగులతో ముస్తాబు చేస్తున్నారు. విద్యుత్ దీప తోరణాలతో సుందరీకరిస్తున్నారు. 4వ తేదీ ఉదయం స్వామివారిని పెండ్లికుమారునిగా, అమ్మవార్లను పెండ్లి కుమార్తెలుగా చేయడంతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. 5న ఉదయం పుణ్యహావాచన, అంకురార్పణ, ధ్వజా రోహణ, అగ్నిప్రతిష్ఠాపన జరుగనున్నాయి. 7వ తేదీ రాత్రి స్వామివారి దివ్యకల్యాణ మహోత్సవం తరువాత గ్రామోత్సవం ఉంటాయని ఆలయ ఈవో మూర్తి తెలిపారు.



సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయ ఎదుట పందిరి వేస్తున్న సిబ్బంది

పాఠశాల అభివృద్ధికి స్విట్జర్లాండ్ దేశస్తుడు విరాళం

ఏలూరు అర్బన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): రూరల్ మండలంలోని పోణంగి, కంద్రికగూడెం మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠ శాలలను దత్తతతీసుకున్న స్విట్జర్లాండ్ దేశస్తుడు ఇమ్మానియేల్ గురువారం స్కూల్స్‌ను సందర్శించి తాను అందజేసిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు.



ఇమ్మానియేల్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

పోణంగిస్కూలు ప్రాంగ ణమంతా సిమెంట్‌తో ఫ్లోరింగ్, గోడలకు పెయి ంటింగ్, తదితర పనులకు ఈయన విరాళాన్ని అందజేశారు. స్కూలులో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో దాత ఇమ్మానియేల్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నానని తెలిపారు. అనంతరం ఆయనను ఉపాధ్యాయులు సత్కరించారు. హెచ్‌ఎం, టీచర్లు, యూటీఎఫ్ నాయకులు అలీ, ఏపీఎస్టీఏ నాయకులు స్టీవెన్, స్మార్ట్ సిటీ లయన్స్ క్లబ్, ట్రేస్ ఇండియా సంస్థ ప్రతినిధులు యాంజిలో, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలి

చింతలపూడి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 29, 30 తేదీల్లో తుపాను ప్రభావం వలన వర్షాలు పడతాయన్న సూచనలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ పాష తెలిపారు. చింతలపూడి సబ్ డివిజన్‌లో లింగపాలెం, టినరసాపురం ఏరియాల్లో ధాన్య ం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. స్థానిక ఏడీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో అప్పటికే అధికారులను అన్ని మండలాలకు పంపి తుపాను హెచ్చరికలపై అప్రమత్తం చేసినట్టు చెప్పారు. రెండు రోజులుగా ఎండ బాగా ఉండడంతో ఆరబోసిన ధాన్యం కొనుగోలు చేస్తున్నట్టు చెప్పారు. చింతలపూడి మండలం తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో ఉన్నందున తెలంగాణ ప్రాంతం నుంచి వచ్చే ధాన్యానికి రైతు సేవా కేంద్రాల నుంచి ట్రక్ షీట్‌లు ఇస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయని, వీటి పై నిఘా పెంచుతామని చెప్పారు. సమావేశంలో ఏడీ నాగకుమార్, ఏవోలు మీనాకుమారి,



ధర్మాజీగూడెంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న హబీబ్ పాష

మురళీకృష్ణ పాల్గొన్నారు.

● లింగపాలెం : మండలంలో ధాన్యం కొనుగోలును వేగవంతం చెయ్యాలని ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్‌భాషా వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ధర్మాజీగూడెంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయనతో పాటు ఏడీఏ బి.నాగకుమార్, ఏవో మురళీకృష్ణ రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు



ఇంటర్వ్యూ చేస్తున్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్

చింతలపూడి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన కోసం స్థానిక ఆర్‌కే ఫంక్షన్ హాలులో గురువారం 139 మందికి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతలపూడి రిమోట్ ఏరియా అని, తనకు తెలిసిన పలు కంపెనీలు, ఈ-కామర్స్, మీడియా, బ్యాంకింగ్ రంగాల్లో ఉన్న వారితో సంప్రదించానని తెలిపారు. ముందుగా ఇక్కడ ఉన్న యువతలో ఉన్న నైపుణ్యాన్ని పరీక్షించడానికి ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. నైపుణ్యం లేనివారికి స్కిల్ డవలప్‌మెంట్ ద్వారా శిక్షణ ఇస్తానన్నారు. ఈ నెల 29న జంగారెడ్డిగూడెంలో కూడా ఈ తరహా ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

● జంగారెడ్డిగూడెం : నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ప్రోద్బలంతో శుక్రవారం స్థానిక టౌన్‌హాల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఆర్.కృష్ణ తెలిపారు. యువత తమ బయోడెటాతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఏలూరు మండలం నార్త్ సెక్షన్ పరిధిలో ఉన్న అశోక్‌నగర్ సబ్‌స్టేషన్ మరమ్మతు కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అశోక్‌నగర్, ఆర్‌ఆర్ పేట, నాలుగుళ్ల సెంటర్, పానుగంటి వారివీధి, అతిథి హోటల్ రోడ్డు, శంకరమఠం, విద్యా విహార్ సెంటర్, అమీనాపేట, అశోక్‌నగర్, ఎన్‌ఆర్‌పేట, ప్రభుత్వాస్పత్రి, పోలీస్ క్వాటర్స్ ఏరియా, జడ్పీ కార్యాలయం, కలెక్టరేట్ ఏరియా, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కేఎం అంబేడ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

● భీమడోలు : సూరప్పగూడెం సబ్ స్టేషన్ పరిధిలోని వార్షిక మరమ్మతులు, ట్రీ కట్టింగ్ కారణంగా పోలసానపల్లి, కురెళ్ళగూడెం, భీమడోలు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఉంగుటూరు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : మినీ గోకులం షెడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో జి.రాజ్‌మనోజ్ కోరారు. ఎంపీడీవో కార్యాలయం లో గురువారం జరిగిన ఉపాధి హామీ పథకంలో నిర్మించపై చర్చించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైమ్ కార్నర్

చికెన్ వ్యర్థాలు స్వాధీనం



పెదపాడు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : చేపల చెరువుల్లో మేతగా వేసేందుకు చికెన్ వ్యర్థాలను తరలిస్తున్నారనే సమాచారం మేరకు పెదపాడు, పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి చికెన్ వ్యర్థాలను తరలిస్తున్న ఐషర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లుగా ఎస్సై కేఎస్ సతీష్ తెలిపారు. వాహనాన్ని, వాహనం లోని చికెన్ వ్యర్థాలను స్వాధీనం చేసుకుని వాహ న యజమాని, డ్రైవర్లపై పెదపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. చికెన్ వ్యర్థాలను గోతిలో పూడ్చి పెట్టించినట్లుగా ఎస్సై తెలిపారు.

సారా విక్రేతలు అరెస్ట్

చింతలపూడి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : చింతలపూడి ఎక్సైజ్ పరిధిలో మక్కినవారి గూడెంకి చెందిన వీరంకి పద్మావతి నుంచి ఐదు లీటర్లు, పాతిమాపురంలో ఎం.చార్లెస్ నుంచి ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఇరువురిపై విడివిడిగా కేసులు నమోదు చేసినట్లు సీఐ పి.అశోక్ తెలిపారు. ఎస్ఐలు ఆర్‌వీఎల్.నరసింహారావు, అబ్దుల్ ఖలీల్, సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ద్వారకాతిరుమల, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాళ్లకుంటలో పేకాట స్థావరంపై ద్వారకాతిరుమల పోలీసులు దాడి చేసి, పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న రూ.4,160 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

● నిడమర్రు : బావాయిపాలెం శివారుప పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.24,070లనగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ వీరప్రసాద్ తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామన్నారు.

కేసు నమోదు

లింగపాలెం, నవంబరు28 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదానికి కారణమైన ప్రైవేటు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు పెదవేగి మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ధర్మాజీగూడెంలో గల అరటి తోటలోకి వచ్చి మోటర్ సైకిల్‌పై వెళుతుండగా వలసపల్లి అడ్డ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న ప్రైవేటు బస్సు ఢీ కొట్టినట్లు తెలిపారు. దీంతో వారికి బలమైన గాయాలు అవ్వడంతో మెరుగైన వైద్యం నిమిత్తం ధర్మాజీగూడెం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ప్రైవేటు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బెల్టు షాపుపై దాడి

జంగారెడ్డిగూడెం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎక్సైజ్ పోలీసులు తంగిడిగూడెంలో దాడులు నిర్వహించి బెల్టుషాపు నిర్వహిస్తున్న మహిళ నుంచి 12 మద్యం సీసాలను స్వాధీన పరుచుకుని ఆమె పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కె.శ్రీనుబాబు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆందోళన

కుక్కునూరు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం.వెంకటాచారి డిమాండ్ చేశారు. దాచారం సచివాలయం వద్ద గురువారం ఆందోళన నిర్వహించారు. ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని పోలవరం ముంపులో లేని భూములకు వ్యవసాయ రుణాలతో పాటు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు ఇవ్వాలని కోరారు. అలాగే సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులు నష్ట పోకుండా చూడాలన్నారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. కె.బాబురావు, నాగరాజు, మహేష్, లక్ష్మీ, వెంకట రమణ, సత్యవతి పాల్గొన్నారు.

● కామవరపుకోట : సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీలోని కొండగూడెంలో ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు అందచేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ర్యాలీ నిర్వహించారు. మండల సీపీఐ కార్యదర్శి టీవీఎస్ రాజు ఇల్లు లేని పేదల నుంచి అర్జీలు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు.

మహిళా రక్షణపై అవగాహన

ఏలూరు క్రైం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని అభయ రక్షక మహిళా దళం ఆ పరిధిలో ఉన్న కాలేజీలు, స్కూళ్ళు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్‌కు, మాల్స్ వంటి ప్రదేశాల వద్దకు వెళ్ళి మహిళలు, యువతులకు అవగాహన కల్పించారు. ముమ్మర గస్తీ చేపట్టారు. మహిళల రక్షణ కోసం అభయ రక్షక మహిళా దళం ఏర్పాటు చేయడం జరిగిందని ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తే వెంటనే 112కు కాల్ చేయాలని సూచించారు. కాల్ చేసిన పది నిముషాలలోపే అభయ మహిళా రక్షక దళం వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుంటుందన్నారు. మహిళా రక్షణ కోసం కట్టుదిట్టమైన రక్షణ చర్యలు చేపట్టారని ఎవరు అధైర్యపడవద్దని ధైర్యంగా కాల్ చేయాలని సూచించారు.

● ద్వారకాతిరుమల: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కల్గిఉండటం ఎంతో అవసరమని మహిళా సంక్షేమ కార్యదర్శి కమలకుమారి అన్నారు. దొరసానిపాడులో గురువారం ఓ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు చట్టాలపైనా, పోలీస్ వ్యవస్థపై అవగాహన కల్గించారు. మాండలేజ్ కంపెనీ, ఆఫ్రోసంస్థ, మహిళా పోలీస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో సంస్థ ప్రతినిధి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గన్నిని కలిసిన చైర్ పర్సన్

భీమడోలు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గన్ని క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పద్మశ్రీ ప్రసాద్ గన్ని వీరాంజనేయులను గురవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో పార్టీ సభ్యత్వాల నమోదు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై గన్నితో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ చర్చించారు. జిల్లాలో సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్ళే విధంగా కలికట్టుగా పనిచేయాలని



గన్నితో మాట్లాడుతున్న పద్మశ్రీ ప్రసాద్

సూచించారు. చైర్‌పర్సన్‌తో పాటు ఏలూరు 23వ డివిజన్ కార్పొరేటర్ కె.సాంబ, బీసీ నాయకులు అచ్యుత్‌గౌడ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన

పెదవేగి, నవంబరు 28(ఆంధ్రజ్యోతి) : ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలని, తహసీల్దారు ఎస్వీ.భ్రమరాంబ అన్నారు. త్వరలో జరుగనున్న నీటి సంఘం ఎన్నికలకు సంబంధించి పోలింగ్ అధికారులకు పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు. రీసోర్స్‌పర్సన్లు సురేష్ కుమార్, రంగప్రసాద్ పోలింగ్ అధికారులకు అవగాహన కల్పించారు.

పోస్టర్ పెయింటింగ్ పోటీ

ఏలూరు అర్బన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక డీఎంహెచ్‌వో కార్యాలయంలో విద్యార్థులకు పోస్టర్ పెయింటింగ్ పోటీ నిర్వహించారు. 81 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. తొలి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలు డిసెంబరు ఒకటిన నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్య క్రమంలో నగదు బహుమతులు అందజేస్తామన్నారు. డాప్ క్యూ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ బాలాజీ, జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు సరి చేయరూ..

టి.నరసాపురం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు సరి చేయాలని కోరుతూ పుట్రేల గ్రామానికి చెందిన యువకులు గురువారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈకి వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామానికి వచ్చే రోడ్డు మార్గంలో, రెండు చోట్ల విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగి పోయాయని, దీంతో విద్యుత్ వైర్లు చేతి కందే ఎత్తులో వేలాడుతున్నాయని సమస్య పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బి.నాగేంద్ర, కె.నాగరాజు, ఉన్నారు.

నా భూమి ఇప్పించండి

ఏలూరు రూరల్ నవంబరు28,(ఆంధ్రజ్యోతి): తన భూమిలోని 10 ఎకరాల చేపల చెరువును ఓ వైసీపీ నాయకుడు ఆక్రమించాడని ఏలూరు రూరల్ మండలం కొక్కిరాయిలంకకి చెందిన దంతులూరి ఆనందరాజు ఆరోపించారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొక్కిరాయిలంకలో తనకున్న భూమిలో 10 ఎకరాలు అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయ కుడు కబ్జా చేశాడన్నారు. తనకు వాస్తవంగా ఉన్న భూమిని గుర్తించి ఆక్రమణకు గురైన చెరువును తనకు అప్పగించాలని కోరారు.

ఇస్కాన్ చిన్మయ కృష్ణదాస్ అరెస్ట్‌కు నిరసనగా ఆందోళన

ఏలూరు రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): దేశద్రోహం ఆరోపణలపై ఇస్కాన్‌కు చెందిన చిన్మయ కృష్ణదాస్‌ను బంగ్లాదేశ్ ప్రభుత్వం అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ఏలూరు వసంతమహల్ సెంటర్ వద్ద గురువారం హిందు సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి, బంగ్లాదేశ్ పతాకాన్ని దగ్ధం చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ కృష్ణదాస్ అరెస్ట్ హిందు సమాజంలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయన్నారు. తక్షణం కృష్ణదాస్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రణాళికతో ముందుకు సాగాలి

ఏలూరు రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఉన్నత లక్ష్యం, ప్రణాళికతో ముందుకు వెళితే ఏ స్థాయికి అయినా చేరుకోవచ్చునని సెట్‌వెల్ సీఈవో ప్రభాకర్ అన్నారు. శనివారపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెట్‌వెల్ ఆధ్వర్యంలో గురువారం 9,10 తరగతి విద్యార్థులకు పర్సనాలిటి డెవలప్‌మెంట్, కెరీర్‌గైడెన్స్ సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భయాందోళన పక్కనపెట్టి లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. హెచ్‌ఎం ప్రకాష్ ఉపాధ్యాయులు, పీడీ పద్మలత పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు నిర్వహించాలి

ఏలూరు అర్బన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లీడర్‌షిప్ శిక్షణ తరగతులను నాన్-రెసిడెన్షియల్ విధానంలో జిల్లా కేంద్రాల్లోనే నిర్వహించాలని ఏపీ ఎస్టీఏ నాయకులు స్టీవెన్, రమణ, ప్రసాద్ డిమాండ్ చేశారు. ఇటీవల ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పాఠశాల విద్య ఉన్నతాధికారులు జరిపిన చర్చల సందర్భంగా శిక్షణ తరగతులను నాన్-రెసిడెన్షియల్ విధానంలోనే జరిపేందుకు హామీ ఇచ్చారని, దీనికి విరుద్ధంగా ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 9 కేంద్రాల్లో మాత్రమే నిర్వహించడానికి నిర్ణయించి గతంలో ఇచ్చిన హామీని విస్మరించారని ఆరోపించారు.

10న ఛలో విజయవాడ

జంగారెడ్డిగూడెం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ రద్దుకోరుతూ డిసెంబర్ 10న ఛలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీ సీపీఎస్ ఈఏ రాష్ట్ర కార్యదర్శి ఆర్.నాగదుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను గురువారం విడుదల చేశారు. ఏపీ టీఎఫ్ మండల అధ్యక్షుడు ఐవీ రత్నం సుబ్బారావు, సాయిబాబా, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గానొడెర్మా తెగులుపై అప్రమత్తంగా ఉండాలి

టి.నరసాపురం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పామాయిల్ సాగు రైతులు గానొడెర్మా తెగులుపై అప్రమత్తంగా ఉండాలని ఏవో జి.లక్ష్మి సూచించారు. సీతంపేటలో గురువారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు పామాయిల్ సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కోకో ఫీల్డ్ ఆఫీసర్ దేముడు బాబు, ఏరియా ఆఫీసర్ అరవింద్, దుర్గాప్రసాద్, సర్పంచ్ ఎన్.శిరీషా, కాశివిశ్వేశ్వరరావు, పి.పూర్ణశేఖర్, తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

కొయ్యలగూడెం, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): స్థానిక సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం జరుగుతుందని డీఈ పీఆర్.అహ్మద్‌ఖాన్ తెలిపారు. సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ డాక్టర్ బి.సత్యనారాయణ హాజరవుతారని, వినియోగదారులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఏఈ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఒకటిన పాటలు, ఏకపాత్రాభినయం పోటీలు

ఏలూరు కార్పొరేషన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ప్రజా నాట్య మండలి ఆధ్వర్యంలో డిసెంబరు ఒకటో తేదీన రాజమహేంద్రవరంలోని అంబల్ల సూర్యారావు భవన్ సీపీఐ కార్యాలయంలో దేశభక్తి, జానపద పాటలు, సాంఘిక చారిత్రాత్మక ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఏపీ ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, కన్వీనర్ బీకే ధర్మారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో 18 నుంచి 35 ఏళ్ల యువత పాల్గొనవచ్చన్నారు. మొదటి మూడు బహుమతులు పొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు తీసుకు వెళ్తామని తెలిపారు. వరుసగా వీరికి రూ.వెయ్యి, 750, 500 రూపాయలు చొప్పున బహుమతులుగా అందచేస్తామన్నారు.

ఫారెస్టును పరిశీలించిన రేంజ్ అధికారి



జామాయిల్ వనాలు పరిశీలిస్తున్న రెంజ్ అధికారి దుర్గాప్రసాద్

జీలుగుమిల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : అటవీ సంరక్షణపై ప్రత్యేక నిఘా ఉంచామని జంగారెడ్డిగూడెం ఫారెస్టు రేంజ్ అధికారి దుర్గాకుమార్‌బాబు అన్నారు. జీలుగుమిల్లి, బర్రింకల పాడు సమీపంలో అటవీ ప్రాంతంలో వనాలు, టేకు, జామాయిల్ బీట్‌లను పరిశీలించారు. బాధ్యతగా విధులు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. రాత్రి పగలు తేడా లేకుండా కాపలా కాయాలన్నారు. ఆయన వెంట డిఆర్‌వో ధర్మారావు, ఎఫ్‌బీవోలు మారేష్, లలితకుమారి ఉన్నారు.

ఆస్పత్రికి కుర్చీలు, బెడ్ షీట్‌లు

జంగారెడ్డిగూడెం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏరియా ఆస్పత్రికి నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం త్రీ సీటర్ కుర్చీలు ఆరు, 300 బెడ్ షీట్‌లు అందచేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ బేబికమల తెలిపారు. నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్‌ఎం డాక్టర్ వి.రాంబాబు, నవభారత్ ఫ్యాక్టరీ పీఆర్వో రాఘవరావు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే

ఏలూరు టూ టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): అణగారిన వర్గాల అభ్యున్నతికి మహాత్మజ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తన సతీమణి సావిత్రి బాయిపూలే ద్వారా మహిళల విద్యకు మార్గదర్శ కులిగా నిలిచారని అన్నారు. సాంఘిక సంస్కరణ ఉద్యమం ద్వారా పూలే ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ కార్యాలయంలో ఎం.అశోక్‌కుమార్ అధ్యక్షతన జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మానవత స్వచ్ఛంద సంస్థ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ ఎన్.అజయ్ బాబు, బి.రాజేశ్వరరావు, బి.వేణుగో పాల్, వి.వెంకన్న, సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, టీడీపీ నేతలు

● ఏలూరు రూరల్ : స్థానిక విద్యుత్ భవన్‌లో మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి నిర్వహించారు. ఈఈ కేఎం అంబేడ్కర్ పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఏవో ఫైనాన్స్ రాజశేఖర్, డిప్యూటీ ఈఈలు టి.రాజకుమార్, టి.నాగేశ్వరరావు, ఎ.రమాదేవి, ఎన్.సుధీర్, నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయం, జ్యూట్ మిల్లు సెంటర్లో ఉన్న మహాత్మజ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌పీఆర్ విటల్‌కుమార్ బీసీ కులాల జేఏసీ చైర్మన్ లంకా వెంకటేశ్వర్లు, బీసీ ఎంప్లాయిస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఏసు రాజు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

● చింతలపూడి : స్థానిక మేడబడి సెంటర్‌లో ఉన్న జ్యోతిరావుపూలే విగ్రహానికి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలు, సామాజిక చైతన్యం గురించి మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జె.ముత్తారెడ్డి, సిహెచ్.ధర్మరాజు, బి.అనీష్‌కుమార్, బీసీ ఉద్యోగ సంఘ నాయకులు ఎ.అప్పారావు, కె.చిన్నారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

● జంగారెడ్డిగూడెం : బీసీల మార్గదర్శి, సాంఘిక సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావ ఫూలే వర్ధంతి కార్యక్రమాన్ని జంగారెడ్డిగూడెం పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చంద్రశేషు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ నాయకులు దుర్గారావు, టి.రాము, టి.ప్రసాద్, కె.ఉమా ప్రసాద్, టి.వెంకటేశ్వరరావు, పోసిబాబు, అయ్యప్ప, ప్రసాద్ పాల్గొన్నారు.

దొంగల ముఠా కలకలం

భీమవరంలో తొమ్మిది మంది అరెస్టు.. ముగ్గురు పరారీ

రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, మారణాయుధాలు స్వాధీనం



దొంగలను అరెస్టు చేసి వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ అద్నాన్ నయీం అస్మి (ఇన్‌సెట్‌లో) పోలీసులు స్వాధీనం చేసుకున్న మారణాయుధాలు

భీమవరం క్రైం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): వ్యాపారంలో నష్టం వచ్చిన ఒక వ్యక్తి ధనవంతుల నివాసాల్లో దొంగతనం చేయాలని ఒక ముఠాను ఏర్పాటు చేసి దోచుకునే ప్రయత్నం చెయ్యగా పోలీసులకు పట్టుబడ్డారు. భీమవరంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి వివరాలు వెల్లడించారు. కాకినాడ జిల్లా పెదపూడి మండలం రాజపూడి గ్రామానికి చెందిన గంపల ఆనందబాబు వ్యాపారంలో నష్టాలు రావడంతో ఇక వ్యాపారం వల్ల లాభం లేదని ఎక్కడైనా ధనవంతుల ఇళ్ళ ల్లో దొంగతనాలు చేసి విలాసవంతంగా బ్రతకాలనే ఉద్దేశంతో భీమవరం రెండో పట్టణంలోని వంశీకృష్ణనగర్ ఏరియాలో ఉన్న వేగేశ్న రంగరాజు అనే వ్యక్తి నివాసాన్ని ఎంచుకున్నాడు. ఆనంద బాబు స్నేహితుడు అయిన బత్తిన రవీంద్రకుమార్‌ను కలుసుకుని ఒక పథకం ప్రకారం ఆ ఇంటిని దోచుకోవాలని చెప్పడంతో పాటు ఇంట్లో ఎవరైనా అడ్డు వచ్చినా కూడా హతమార్చాలని చెప్పాడు. దీంతో రవీంద్రకుమార్ అతని స్నేహితుడైన గోనిపాటి నానికి విషయం చెప్పగా అతను రాజమండ్రి, కాకినాడకు చెందిన కొందరిని బరిలోకి దింపేందుకు సిద్ధమయ్యారు. మొత్తం 12 మంది కలిసి ఒక పథకాన్ని రచించుకుని దోచుకోవాలనుకుంటున్న ఇంటిని రెక్కీ చేశారు.

వంశీకృష్ణనగర్‌లో రెండు సార్లు రెక్కీ

వంశీకృష్ణ నగర్‌లో ఉన్న వేగేశ్న రంగరాజు నివాసం వద్ద ఈనెల 10వ తేదీన రెండు సార్లు రెక్కీ నిర్వహించారు. పూర్తిగా అవగాహనకు వచ్చాక ఈనెల 23వ తేదీ రాత్రి సుమారు 2 గంటల ప్రాంతంలో రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలపై బయలుదేరి వచ్చారు. సుత్తులు, గుణపాలు, కత్తులు, ఇనప రాడ్లు వారిని గుర్తు పట్టకుండా ఉండేందుకు మంకీ క్యాప్‌లు, గ్లౌజులు, నల్లటి టీషర్టులు తీసుకుని వచ్చారు. అయితే ఆ సమయంలో వాచ్‌మెన్, ఇంటి యజమాని గట్టిగా కేకలు వెయ్యడంతో వారు అక్కడ నుంచి పారిపోయారు. ఆతర్వాత ఇంటి యజమాని వేగేశ్న రంగరాజు టూటౌన్ పోలీసులకు ఈనెల 24వ తేదీన ఫిర్యాదు చేశారు.

రెండోసారి దొంగతనానికి ప్రయత్నం

ఆరోజు దొంగతనం చెయ్యడానికి కుదరకపోవడంతో మరలా రెండవ సారి ఈనెల 27వ తేదీన ఆ పన్నెండు మందిలో తొమ్మిది మంది భీమవరంలోని ఎస్ కన్వెన్షన్ రోడ్డు దగ్గర తిరుగుతూ ఉండగా అప్పటికే వారిపై కన్నేసి ఉంచిన టూటౌన్ సీఐ కాళీచరణ్ చాకచక్యంగా సిబ్బందితో కలిసి ఆ తొమ్మిది మందిని అరెస్టు చేసి 2 కార్లు, 2 బైక్‌లు, కత్తులు, సుత్తులు, రాడ్లు, మాస్కులు, గ్లౌజులు, తాడు స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టు అయిన వారి వివరాలు

కాకినాడ జిల్లా పెదపూడి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన గంపల ఆనంద్‌బాబు, కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వికె రాయపురం గ్రామానికి చెందిన బత్తిన రవీంద్రకుమార్, గోనుపాటి నానిబాబు, రాజమండ్రి, సింహాచలం నగర్‌కు చెందిన దడాల శివశంకర్, గుంట రత్నకుమార్, దొంతుమల్ల శ్యామ్, రాజమండ్రి వెంకటస్వామి స్వామి నగర్‌కు చెందిన ఉప్పకుమార్ రాజు, రాజమండ్రి మున్సిపల్ కాలనీకి చెందిన గంటశాల భవానిశంకర్, రాజమండ్రి సింహాచలం నగర్‌కు చెందిన నొక్కు నానిబాబును అరెస్టు చేశారు. పరారీలో కాకినాడకు చెందిన దార్ల దుర్గానవీన్, గెద్దాడ శ్యామ్ సత్యవరప్రసాద్, రాజమండ్రికి చెందిన చింటూ ఉన్నారని తెలిపారు.

నేటి నుంచే బి ఫార్మసీ కౌన్సెలింగ్

భీమవరం ఎడ్యుకేషన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బి ఫార్మసీలో చేరేందుకు ఏపీఈఏపీ సెట్ 2024 ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు శుక్రవారం నుంచి కౌన్సెలింగ్ మొదలుకానుంది. ఎంపీసీ విద్యార్థులకు ఒకసారి కౌన్సెలింగ్ బైపీసీ విద్యార్థులకు మరోసారి కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉంది. అలాంటిది ఈ ఏడాది కౌన్సెలింగ్ ఆలస్యం అవడం వలన రెండు గ్రూపుల విద్యార్థులకు ఒకేసారి కౌన్సెలింగ్‌ను ప్రభుత్వం ప్రకటించింది. అయితే ముందు మూడు రోజులు ఎంపీసీ విద్యార్థులకు ఫీజు చెల్లింపు మొదలై కళాశాలల ఎంపిక చేసేలా అవసరం ఇచ్చారు. బైపీసీ వారికి 7రోజులు కౌన్సెలింగ్ సాగనుంది. రెండు గ్రూపులకు తేదీలు వారీగా ఈనెల 29న మొదలైన కౌన్సెలింగ్ ఆప్షన్ మార్పు డిసెంబర్ 8వ తేదీతో ముగుస్తుంది. సీట్లు కేటాయింపు ఎంపీసీ విద్యార్థులకు 4వ తేదీన జరుగుతుంది. బైపీసీ విద్యార్థులకు 11 తేదీన కేటాయిస్తారు.

ఎంపీసీ కౌన్సెలింగ్ ఇలా..

కౌన్సెలింగ్‌లో ఆన్‌లైన్‌లో విద్యార్థులు ఈనెల 29, 30 తేదీలలో ఫీజు చెల్లింపు చేయాలి. సర్టిఫికెట్ల పరిశీలన ఈనెల 29 నుంచి వచ్చేనెల 1వ తేదీ వరకు చేసుకోవాలి. ఇదే తేదీలలో కళాశాలల ఎంపిక చేసుకోవాలి. ఒక వేళ కళాశాల మార్పుకోవాలంటే 2వ తేదీన మార్పుచేసుకోవచ్చు. 4వ తేదీన సీట్లు కేటాయిస్తారు. 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు ఎంపికైన కళాశాలలో రిపోర్ట్ చేసుకోవాలి. 5వ తేదీ నుంచి కళాశాలలో తరగతులు ప్రారంభం అవుతాయి.

బైపీసీ కౌన్సెలింగ్ ఇలా..

ఈనెల 30 తేదీ నుంచి వచ్చే నెల 5 తేదీ వరకు ఫీజు చెల్లింపులు చేసుకోవాలి. వచ్చే నెల 2 తేదీ నుంచి 6 వరకు సర్టిఫికెట్స్ పరిశీలన ఉంటుంది. 3వ తేదీ నుంచి 7 వరకు కళాశాలల ఎంపిక ఆప్షన్ చేసుకోవాలి. 8వ తేదీన ఆప్షన్ మార్పు చేసుకోవచ్చు. 11వ తేదీన సీట్లు కేటాయింపు చేస్తారు. కళాశాలలో రిపోర్టింగ్ 11వ తేదీ నుంచి 14వ తేదీ వరకు చేసుకోవాలి. 12వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆర్జీయూకేటీ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

నూజివీడు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) :ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి ఆర్జీయూకేటీ రోబోటిక్స్ ఫర్ అటానమస్ నావిగేషన్ సిస్టమ్స్‌పై స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆర్జీయూకేటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ్ కుమార్, యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఎస్.అమరేంద్రకుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి గోడపత్రికను వారు గురువారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ డిసెంబర్ 10వ తేదీ నుంచి 14 వరకు ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించటం జరుగుతుందని, ఇందులో 50మంది అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, అనంతరం 400 మంది విద్యార్థుల కోసం నాలుగు క్యాంపస్‌లలో శిక్షణ అందించేందుకు ఈ అధ్యాపకులు కృషి చేస్తారన్నారు. ఈ స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో పాల్గొనే విద్యార్థులు 9949860571కు సంప్రదించవచ్చని వారు తెలిపారు.

తాగునీటి సమస్య పరిష్కారం



బోరు పనులు ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

ముసునూరు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): రమణక్కపేట గ్రామ పంచాయతీ పరిధి అరుంధతి నగర్‌లో రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి సహకారంతో తాగునీటి సమస్య పరిష్కారమైంది. మూడేళ్ళగా అరుంధతి నగర్ ప్రజలు తీవ్ర తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నా రని టీడీపీ నాయకులు ఇటీవల మంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. దీని పై స్పందించిన మంత్రి వెంటనే నూతన మంచినీటి బోరు ఏర్పాటుకు రూ.3లక్షల నిధులను ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా మంజూరు చేయించారని గ్రామ టీడీపీ అధ్యక్షుడు రంగు ఆంజనేయులు తెలిపారు. గురువారం నూతన బోరు వేసే పనులను ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సత్యప్రసాద్‌తో కలిసి ఆంజనేయులు ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు రంగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పుట్టకుండానే అమ్మకానికి బిడ్డ

వైద్య ఖర్చులకు నగదు చెల్లింపు

డెలివరీ కావడంతో తీసుకెళ్లడానికి విజయవాడ నుంచి వచ్చిన మహిళ

అడ్డుకున్న పోలీసులు..

ఐసీడీఎస్ అధికారుల విచారణ

జంగారెడ్డిగూడెం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పేదరికం జయించలేక కన్నబిడ్డను అమ్ముకోవడానికి ప్రయత్నించారో లేక అదే వృత్తిగా పెట్టుకున్నారో తెలియదు గానీ అమ్మ కడుపు నుంచి రాకముందే బేరం మాట్లాడుకున్న దంపతులు బిడ్డ పుట్టగానే ఓ మహిళకు అప్పగించడానికి సిద్ధపడిన ఘటన జంగారెడ్డిగూడెంలో ఆలస్యంగా వెలుగుచూసింది. పురిటి బిడ్డను తీసుకువెళ్లడానికి ప్రయత్నించిన ఓ మహిళను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబీ కమల చొరవతో ఆసుపత్రి సిబ్బంది పోలీసులు అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం వేళ్ళచింతలగూడెం గ్రామానికి చెందిన కొయ్య చినబాబు ద్వారకాతిరుమల మండలం తిమ్మనపాలెం గ్రామానికి చెందిన గౌరీని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. కులాంతర వివాహం కావడంతో గౌరీ వైపు బంధువులు వీరిని పట్టించుకోవడం లేదు. వివాహం అనంతరం వీరు ఐదుగురు పిల్లలను కన్నారు. ఈ నెల 26వ తేదీ రాత్రి పదిగంటల ప్రాంతంలో గౌరీ ఐదవ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం ఆసుపత్రి వైద్యులు పిల్లలు పుట్టకుండా ఆమెకు సిజేరియన్ చేశారు. బిడ్డ పుట్టిన కొద్ది గంటలకే విజయవాడ బెంజ్‌సర్కిల్ కు చెందిన లక్ష్మి అనే మహిళ పుట్టిన మగబిడ్డను తీసుకువెళ్ళడానికి బిడ్డ తల్లిదండ్రులతో మాట్లాడుతుండగా విన్న సిబ్బంది వెంటనే ఆ విషయాన్ని ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బేబీ కమలకు సమాచారమందించారు. వెంటనే ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రికి వచ్చిన పోలీసులు మహిళను విచారించగా విస్తుపోయే విషయాలు చెప్పింది.





బాలింత గౌరీ, తండ్రి చినబాబును విచారిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

తన సోదరికి పిల్లలు లేక పోవడంతో పెంచుకోవడానికి ఈ బిడ్డను తమకు ఇస్తానన్నారని గత కొంతకాలం నుంచి మందులకు, వైద్యానికి రూ.20 వేలు ఇచ్చినట్లు ఆమె తెలిపింది. అందుకే బిడ్డను తీసుకువెళ్ళడానికి వచ్చినట్లు చెప్పింది. తల్లిదండ్రులకు ఇష్టపూర్వకంగా బిడ్డను ఇచ్చినా చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలి గానీ ఇలా అప్పుడే పుట్టిన పసికందును తీసుకువెళ్ళడం చట్టరీత్యా నేరమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబీ కమల ఆ మహిళను హెచ్చరించారు. దీంతో పోలీసులు ఆ మహిళను గద్దించి ఆసుపత్రి నుంచి పంపించి వేశారు.

ఐసీడీఎస్ సీడీపీవో విచారణ

ఐసీడీఎస్ సీడీపీవో పి.బ్యూలా సిబ్బందితో పసిబిడ్డ తల్లిదండ్రులు చినబాబు, గౌరీలను విచారించారు. చట్టప్రకారమే దత్తత ఇవ్వాలి కానీ సొంత పిల్లలైనంత మాత్రాన ఎవరికి పడితే వారికి ఇవ్వడానికి వీలు లేదని హెచ్చరించారు. ఇదిలావుండగా నాలుగో బిడ్డ పండుబాబు ప్రస్తుతం తల్లిదండ్రుల వద్ద లేడు. ఎక్కడ ఉన్నాడో తీసుకురావాలని ఐసీడీసెస్ అధికారులు కోరారు. పిల్లలను పేదరికం కారణంగా పోషించలేక పోతే స్త్రీ,శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సంరక్షణ కేంద్రాలలో చేర్పిస్తామని తెలిపారు.

నాయకత్వ సామర్థ్యాన్ని పెంచుకోవాలి

ఆగిరిపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు తమ నాయకత్వ సామర్థ్యాన్ని అభివృద్ధి పరుచుకోవాలని విద్యాశాఖ జోన్ -2 రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.నాగమణి అన్నారు. తోటపల్లి హీల్ ప్యారడైజ్ ఆవరణలో జరుగుతున్న ఆరు రోజుల ప్రధానోపాధ్యాయుల, మండల విద్యాశాఖ అధికారుల స్కూల్ లీడర్షిప్ శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన సందర్భంగా ఆమె ప్రసంగించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచాలని, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం.లక్ష్మమ్మ మాట్లాడుతూ శిక్షణ ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. భోజన వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల తరపున లక్ష రూపాయలు విరాళాన్ని హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కోనేరు సత్యప్రసాద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకురాలు శ్రీలత, ఏలూరుజిల్లా ఏ.ఎం.ఓ రెడ్డి రామారావు, ఆగిరిపల్లి ఎంఈవో కె.ఆనంద్‌కుమార్, హీల్ సీఈవో కూరపాటి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సత్యప్రసాద్‌కు చెక్ అందిస్తున్న ప్రతినిధులు

పూలే ఆశయాలు మహోన్నతం



కైకలూరులో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కైకలూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు మహోన్నతమైనవని బీసీ సంఘం నేతలు కొనియాడారు. కోరుకొల్లు రోడ్డు సెంటర్లో పూలే విగ్రహానికి గురువారం బీసీ సంఘాల నేతల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. స్త్రీ పురుష బేధాలు లేకుండా విద్యపై మక్కువ చూపేలా ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. బి.చిరంజీవి డి.నాంచారయ్య, కట్టా నాగరాజుగౌడ్, ఎంపీటీసీ బుర్ల నాగరాజు, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

● కలిదిండి : కోరుకొల్లులో జ్యోతిరావుపూలే వర్థంతి సందర్భంగా కూటమి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వలవల రామారావు చెన్నంశెట్టి మురళీకృష్ణ, కేశిరెడ్డి బలరామ్, నున్న సుబ్రహ్మణ్యం, మామిడిశెట్టి రాము పాల్గొన్నారు.

● ముదినేపల్లి : స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జ్యోతిరావుపూలే విగ్రహానికి విగ్రహ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షుడు పీవీ రమణ, అధ్యక్షుడు పి.పుణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచి నిమ్మగడ్డ కైకమ్మ, కమిటీ కార్యదర్శి జీవీ వెంకటేశ్వరరావు, నాయకులు ఎన్.భిక్షాలు, ఇ.శ్రీనివాసరావు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే చేసిన సామాజిక సేవలు నిమ్మగడ్డ భిక్షాలు వివరించారు.

● చాట్రాయి : దళితులను విద్యావంతులను చేయటానికి జీవితాంతం పాటు పడిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని సిద్ధార్థ హైస్కూల్ ప్రిన్సిపాల్ పలగాని శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము ఆనందం, సామాజిక చైతన్య వేదిక ఆర్గనైజర్ ఈవీ శ్రీనివాసరావు అన్నారు. చిన్నంపేటలో గురువారం పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ముదినేపల్లిలో పూలే విగ్రహానికి నివాళి

నూజివీడు: జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని నూజివీడులోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ సెక్రటరి నాగరాజు జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కందిపల్లి చెన్నారావు, కృష్ణకుమారి, టీడీపీ నాయకులు గౌరీశ్వరీ, రాజశేఖర్, ఇళయరాజా పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

చాట్రాయి, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు రానున్న మూడు రోజులు అప్రమత్తంగా ఉండాలని ఏవో శివశంకర్ సూచించారు. వాతావరణం అనుకూలంగా ఉంటేనే వరి కోతలు కోయాలని లేకపోతే కొద్ది రోజులు వాయిదా వేసుకోవటం మంచిది అన్నారు. ప్రస్తుతం కల్లాల మీద ఉన్న ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని అన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులు, కౌలు రైతులు పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవచ్చునని, ఈ రబీ సీజన్‌లో వరికి ఎకరానికి రూ.500 చొప్పున డిసెంబరు 31లోగా ప్రీమియం చెల్లించాలని, మొక్కజొన్నకు ఎకరానికి రూ. 483 చొప్పున, పెసర, మినుము ఎకరానికి రూ.60 చొప్పున డిసెంబరు 15లోగా చెల్లించాలని ఏవో కోరారు.

● నూజివీడు టౌన్ : వరి సాగు చేస్తున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని, వరికోతలు వాయిదా వేసుకోవాలని ఏవో ఎ.చాముండేశ్వరి సూచించారు. వరి కోసి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని రైతు సేవా కేంద్రంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా విక్రయించుకోవచ్చన్నారు.

● ముసునూరు : తుఫాన్ హెచ్చరికలతో వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేశారు. చెక్కపల్లి, ముసునూరు, వేల్పుచర్ల, బలివే, అక్కిరెడ్డిగూడెం, చింతలవల్లి, గోపవరం తదితర గ్రామాల్లో ఇప్పటికే సుమారు 1300 టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి, మిల్లులకు తరలించినట్లు ఏవో ఎస్.మధుమోహన్ తెలిపారు. ప్రస్తుతం 2 వేల ఎకరాల్లో ధాన్యం కల్లాలపై ఉందని, నిబంధనల ప్రకారం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, మిల్లులకు పంపుతున్నామన్నారు.

● ముదినేపల్లి : తుఫాను హెచ్చరికలతో రైతులు ధాన్యం అమ్మకాలకు హడావుడి పడుతున్నారు. కల్లాల్లో ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు చేర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వాతావరణ మార్పులతో ఆరబెట్టిన ధాన్యాన్ని మిల్లులకు తోలేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రహదారుల వెంబడి ఆరబెట్టిన ధాన్యాన్ని సంచుల్లోకి ఎత్తి రైతు సేవా కేంద్రాల్లో ఆన్‌లైన్ చేయించుకుని మిల్లులకు రవాణా చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లను తహసీల్దార్ సుభానీ, డిసిఎంఎస్ ఇంచార్జ్ విజయ్ పర్యవేక్షిస్తున్నారు. మండలంలో సుమారు 70 మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మకానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. వర్షాలు కురిస్తే ధాన్యంలో తేమ శాతం పెరిగి ధరల్లో భారీ కోత పడుతుందన్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు.



చాట్రాయిలో కోతకు వచ్చిన వరి పొలం

కేఎల్ నారాయణ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ముదినేపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): సినీ నిర్మాత, దుర్గా ఆర్ట్స్ అధినేత కేఎల్.నారాయణ జన్మభూమి స్ఫూర్తితో స్వగ్రామానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. పెదగొన్నూరులో తాగునీటి సౌకర్యం కోసం కేఎల్.నారాయణ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్, సుమారు రూ.3 లక్షలతో ఏర్పాటు చేసిన సిమెంట్ బల్లలను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. వీరమల్లు నరసింహారావు, ఎంపీడీవో వై.రామకృష్ణ, సర్పంచ్ తాడంకి శిరీష, పరసా ఏడుకొండలు, గుడివాడ వేణు, నాగిరెడ్డి శివప్రసాద్, యార్లగడ్డ గంగయ్య, వీరంకి చక్రపాణి, తాడంకి రాజేష్, గుడిసేవ సురేష్, కోటి రామచంద్రరావు, గుల్లంకి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంకర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కామినేని

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన శిక్షలు

కైకలూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే చట్టపరంగా శిక్ష తప్పదని జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎం.శివకిరణ్ అన్నారు. కైకలూరు న్యాయస్థానాల సముదాయంలో బాల్య వివాహాల వ్యతిరేక చట్టాలపై గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. బాలికలు చదువుకుని ఆర్థికంగా స్థిరపడిన తర్వాత పెళ్లి చేయాలని సూచించారు. బాలికలకు పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు శారీరక వ్యాయామాలను చేయించాలని, యుక్త వయస్సులో వచ్చే శారీరక మార్పులపై వారికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎంవీవీ.సత్యనారాయణ బి.పవన్‌కాంత్, చింతపల్లి జయప్రకాష్, జి.గంగాధర్‌రావు లీగల్ సెల్ కమిటీ పాల్గొన్నారు.

1న బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

నూజివీడు టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణా జిల్లా బాస్కెట్ బాల్ జిల్లాజట్ల ఎంపిక ప్రక్రియను డిసెంబర్ 1వ తేదీన నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సెక్రటరీ బి.సత్యనారాయణ తెలిపారు. నూజివీడు డిఏఆర్ కళాశాలలో నిర్వహించనున్న ఈ జిల్లా జట్ల ఎంపికకు సీనియర్, పురుష, మహిళా క్రీడాకారులు హాజరు కావాలన్నారు. డిసెంబర్ 7వ తేదీ నుంచి 10 వరకు పశ్చిమగోదావరి జిల్లా మార్టేరులో నిర్వహిస్తున్న సీనియర్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా జట్టు పాల్గొంటుందన్నారు.

8న మాదిగల సమ్మేళనం

నూజివీడు టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): డిసెంబర్ 8వ తేదీ నూజివీడులో నిర్వహించ తలపెట్టిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, ఇందుకు సంబంధించి శుక్రవారం నుండి గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. కె.ఉదయ్‌కిరణ్, కోకన్వీనర్లు కె.లవకుమార్, మోహన్‌రావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు

నూజివీడు టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కొత్తూరుతండాలో అల్లూరి సీతారామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రత్యేకావసరాలు కలిగిన ఎ.బుజ్జి, యు.మారెమ్మకు లక్కిరెడ్డిబాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్య సహకారంతో ట్రై సైకిళ్లను ఉచితంగా అందించారు. ట్రస్ట్ ఛైర్మన్ బి.రవినాయక్, సాయికుమార్, ఏలియా, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ధన్యజీవి అన్నే నాగేశ్వరరావు

ఆగిరిపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పేదల బాగు కోసం నిరంతరం కృషి చేసిన అన్నే నాగేశ్వరరావు జీవితం ధన్యమని గుంటూరు మాజీ ఎమ్మెల్యే పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలీ పేర్కొన్నారు. గురువారం ఆగిరిపల్లిలో బీడీ రవికుమార్ అధ్యక్షతన జరిగిన అన్నే నాగేశ్వరరావు సంస్మరణ సభలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్.పద్మశ్రీ, డి.మురళీ, ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్.రామ్మోహన్‌రావు, సీపీఐ నాయకులు సిహెచ్.రామారావు, సీపీఎం నాయకులు జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

ఆగిరిపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన ఆగిరిపల్లిలో చోటుచేసుకున్నది. పోలీసుల సమాచారం మేరకు కూలి పనులు చేసుకునే ఆగిరిపల్లికి చెందిన ఊటుకూరు ప్రవీణ్‌కుమార్(19) ఈ నెల 26 నుంచి కనబడక పోవటంతో చుట్టుపక్కల గాలించగా బుధవారం సగరపేటలో నిరుపయోగంగా ఉన్న బావిలో మృతదేహం లభించింది. మృతుడి తల్లి కుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శుభశేఖర్ తెలిపారు. మద్యం మత్తులో బావిలో పడిపోయి ఉండవచ్చు అని పోలీస్ వర్గాలు తెలిపాయి.

సారాతో ఇద్దరి అరెస్టు

ఆగిరిపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పాత ఈదర, శోభనాపురం గ్రామాల్లో సారా స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ నిమిత్తం ఎక్సైజ్ అధికారులు కోర్టుకు తరలించారు. పాత ఈదర గ్రామానికి చెందిన పల్లగాని అంజనేయులు, శోభనాపురం గ్రామానికి చెందిన కొందరు సుధాకర్ వద్ద సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

వేరువేరు చోట్ల వరి గడ్డి దగ్ధం

కైకలూరు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): వేర్వేరు చోట్ల రెండు అగ్నిప్రమాదాల్లో సుమారు రూ.3లక్షల విలువైన గడ్డివాములు దగ్ధమయ్యాయని అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతికుమార్ అన్నారు. తామరకొల్లు శివారు గంగులవానిగుంటలో రెండు ఎకరాల గడ్డివాము గురువారం దగ్ధమైంది. కోరుకొల్లులో జడ్డు వెంకటేశ్వరరావుకు చెందిన ఐదు ఎకరాల గడ్డివాముకు మంటలు అంటుకోవడంతో అగ్నిమాపకశాఖ అధికారులు అదుపుచేశారు. అప్పటికే చాలావరకు గడ్డివాము దగ్ధమైంది. లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన వరిగడ్డి దగ్ధమవడంతో రైతులు లబోదిబోమన్నారు.

శెట్టి బలిజలు రాజకీయంగా ఎదగాలి

కలిదిండి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): శెట్టిబలిజలంతా రాజకీయంగా ఎదగాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. మూల్లంక పెద్దింట్లమ్మ ఆలయం వద్ద నియోజకవర్గ శెట్టిబలిజ సంక్షేమ సంఘం వనమాసరాధన గురువారం నిర్వహించారు. సమాజంలో బడుగు, బలహీన వర్గాల వారు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. నియోజకవర్గ శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుత్తుల ఈశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ విఠల్‌రావు, బండి తులసీరావు, గుత్తుల శ్రీనివాస్, మామిడిశెట్టి నారాయణ, తంగేళ్ల గణపతి, కేతా అప్పారావు పాల్గొన్నారు.

పెయ్యదూడలతో ఆదాయం పెంచుకోవాలి

కైకలూరు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): లింగ నిర్ధారిత వీర్యంతో పెయ్య దూడలను పొంది పాడి ఉత్పత్తులను రైతులు పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గన్నవరం పశుగణాభివృద్ధి సంస్థ ఈవో డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. రాచపట్నంలో పశుసంవర్ధకశాఖ, పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా గురువారం శిబిరాన్ని నిర్వహించారు. 62 పశువులకు పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. పశువైద్యాధికారి గన్నవరపు రామకృష్ణ, డాక్టర్ పఠాన్ ముస్తాఫాఖాన్, డాక్టర్ ప్రహర్ష, ఎ.లోకేశ్, సిబ్బంది పాల్గొన్నారు.